17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 26 జులై 2024 | పేజీలు 10

## శ్రీకాళహస్తిలో ఆడికృతిక ఉత్సవాలు ప్రారంభం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో దేవస్థానంలో ఉన్న శ్రీవళ్ళి దేవసేన సమేత శ్రీ చెంగల్వరాయ స్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా నేడు దేవస్థానం ప్రాంగణంలో అంకురార్పణ కార్యక్రమాన్ని దేవస్థానం వేద పండితులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, దేవస్థానం ఏ.ఈఓ లోకేష్ రెడ్డి, టెంపుల్ సూపర్డెంట్ అండ్ సిఎస్ఓ నాగభూషణంయాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, దేవస్థానం ప్రధాన అర్చకులు, వేదపండితులు, అర్చకులు దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# డబ్బుకొట్టు... డిప్యూటేషన్ పట్టు



### పశుసంవర్ధక శాఖలో అధికారుల తీరు

**అమరావతి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాలోని పశుసంవర్ధక శాఖలో అక్రమాల పుట్ట పెరిగి పెరిగి పక్క శాఖలకు కూడా విస్తరించేవిధముగా మారినది అనడంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే సచివాలయ ఉద్యోగుల వద్ద నుండి అసిస్టెంట్ ఉద్యోగస్తుల వరకు ముఖ్యంగా వెటర్నరీ అసిస్టెంట్ స్థాయి పోస్టులు డిప్టేషన్ విషయంలో లక్షల్లో చేతులు మారాయి. అంతే కాదండోయ్ జిల్లాస్థాయి అధికారి కుమారుడికి ఫోన్‌పే ద్వారా డబ్బులు మారినట్లు సదరు ఉద్యోగస్తులు చెప్తున్నారు. వెటర్నరీ అసిస్టెంట్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ పోస్టులు లేని చోట కొత్త పోస్టులను సృష్టిస్తున్నారు. వెటర్నరీ అసిస్టెంట్ ఉండాల్సిన చోట లైవ్ స్టాక్ అసిస్టెంట్లు, లైవ్ స్టాక్ అసిస్టెంట్లు ఉండాల్సిన చోట జేవిఓలు విధులు నిర్వహిస్తున్నారు. చంద్రమాకులపల్లె (పుంగనూరు మండలం) ఒరిజినల్ ఉద్యోగిని ముత్తుకూరు (పంజాని మండలం)కి డెప్యూటేషన్ వేశారు. చంద్రమాకులపల్లె పోస్టుకి ఏటావాకిలీ ఉద్యోగి డెప్యూటేషన్ పైన ఉన్నారు. ఎతూరు (పుంగనూరు మండలం) ఒరిజినల్ పోస్ట్ ఉద్యోగిని బంగారుపాలెం మండలానికి డెప్యూటేషన్ వేశారు (5సంవత్సరాలు అవుతుంది). కీలపట్లలో డెప్యూటేషన్ పైన ఉద్యగి కోసం అక్కడ ఒరిజినల్ విఏ పోస్ట్ ఉద్యోగిని పోస్ట్ లేని శంకరరాయలపేటకి డెప్యూటేషన్ పైన పంపారు. గంగవరం మండలంలో సరిపడా స్టాఫ్ ఉన్నా కూడా డెప్యూటేషన్ పైన వేరే వాళ్ళని ఎందుకు వేశారు.లక్కనపల్లె ఉద్యోగిని డెప్యూటేషన్‌పై గంగవరం మండలానికి పంపి సుమారు ఐదు సంవత్సరాలు అయ్యింది, అక్కడ పోస్ట్ ఖాళీగా పెట్టారు. కొలమాసినపల్లె వెటర్నరీ అసిస్టెంట్‌ని బైరెడ్డిపల్లెకి డెప్యూటేషన్ పైన పంపి సుమారు ఐదు సంవత్సరాలు అయ్యింది. బైరెడ్డిపల్లెలో ఒరిజినల్ విఏ పోస్ట్‌లో ఉద్యోగి ఉన్నా కూడా, ఒకే పోస్ట్‌కి ఇద్దరు ఉద్యోగులు పనిచేస్తున్నారు. తవణంపల్లెలాంటి మండలాలో పోస్టులు ఖాళీగా ఉంటే అక్కడికి డెప్యూటేషన్ పైన ఉద్యోగులను పంపకుండా, వారికి సౌకర్యం ఉన్న చోటి డెప్యూటేషన్ వేసుకుంటే ఇక బదిలీలు ఎందుకు అంటే ఒక జిల్లా స్థాయి అధికారి తన ఇష్టానుసారం ఇలా డిప్టేషన్లు

మిగతా 2లో

# మైనింగ్ డీలర్ల గగ్గోలు

### తరలి పోనున్న పరిశ్రమలు
### డీలర్ల రహస్య సమావేశం!
### ఉన్నతాధికారులను కలిసే అవకాశం?



**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వాలు మారినపుడల్లా ఖనిజ పరిశ్రమపై ప్రభావం చూపుతుండడంపై వ్యాపార వర్గాల్లో ఆందోళన నెలకొంటోంది. ముఖ్యంగా పలు పరిశ్రమలకు ముడి పదార్థాలకు పుట్టినిల్లైన గూడూరు డివిజన్‌లోని ఖనిజ పరిశ్రమపై ఈ ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఖనిజ పరిశ్రమలో వేళ్లూనికున్న రాజకీయ నాయకులు ఖనిజపరిశ్రమను హస్తగతం చేసుకుని లాభాలు అక్రమార్జనకు దారులు వేసుకునే పనిలో పడడం దీనికి కారణంగా మారుతోంది. గత ప్రభుత్వాలలో ప్రారంభమైన ఈ వ్యవహారం ప్రస్తుతం తీవ్ర రూపం దాల్చడంతో పరిశ్రమ వర్గాలు, ఎండిఎల్ (మైనింగ్ డీలర్ లైసెన్స్) కలిగిన వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మారి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ మైనింగ్‌పై స్పష్టమైన వైఖరికి రాలేక పోవడంతో వ్యవస్థ కుంటుపడుతోందని పేర్కొంటున్నారు. గూడూరు డివిజన్‌లో లభించే సిలిక, క్వార్ట్జ్, క్వార్ట్జైట్ తదితర ఖనిజాలను పలు పరిశ్రమల్లో ముడి పదార్ధాలుగా వాడుతున్నారు. ఈ ఖనిజ సంపద ఇక్కడ విస్తారంగా లభిస్తుండడంతో పలువురు పారిశ్రామికవేత్తలు ఇక్కడే పరిశ్రమలు నెలకొల్పి పలు ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. దీంతోపాటు దేశంలోని పలు రాష్ట్రాల్లోని పౌండ్రీలు, స్టీలు, గ్లాస్, టైల్స్ పరిశ్రమలకు ఇక్కడ నుంచి రవాణా చేస్తూ ఉపాధి పొందుతుంటారు. ఇక్కడ ఖనిజపరిశ్రమలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 50వేల మంది ఉపాధి పొందుతుంటారు. ఉన్నతచదువులు చదివిన వ్యక్తులు సైతం సిలికా, క్వార్ట్జ్ ఖనిజ వ్యాపారంలో దిగుతూ ఒక ఫ్యాషన్‌గా బావిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఇలా గూడూరు డివిజన్‌లోని లభించే ముడి ఖనిజాలపై ఆధారపడిన పరిశ్రమల వ్యాపారులు,

మిగతా 2లో

# కల్లూరు జగనన్న కాలనీలో భారీగా అక్రమాలు..

### జిల్లా కలెక్టర్ గారు ఇటువైపు దృష్టి సారించండి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలం కల్లూరు పీలేరు జాతీయ రహదారి పక్కన గతంలో జగనన్న కాలనీ పేరుతో ఇంటి పట్టాలను మంజూరు చేయడం జరిగింది. ఇటు రెవెన్యూ అధికారులు అటు గృహనిర్మాణ శాఖ అధికారులు అయినవారికి, నాయకులు ఆదేశించిన వారికి ఇంటి పట్టాలను ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో జగనన్న కాలనీలో పట్టాలు ఇవ్వని ఖాళీ స్థలాల్లో కొంతమంది రెవెన్యూ సిబ్బంది, నాయకులు ఈ స్థలం నాది అని కొంతమంది పేదలకు అమ్మి సొమ్ము చేసుకోవడం జరిగిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా పులిచెర్ల మండలంలో మంగళంపేట, కొత్తపేట, వెంకటదాసరపల్లి తదితర గ్రామాల్లో ప్రభుత్వ భూములను సైతం రాజకీయ నాయకులు అండతో పట్టాలు చేసుకోవడం జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. జగనన్నకాలనీలో ఒక్కొక్క ఖాళీ స్థలాన్ని నాలుగు లక్షల నుండి ఆరు లక్షల వరకు నాయకులు అమ్మి సొమ్ము చేసుకోవడం జరిగిందని బాధితులు వాపోతున్నారు. అంతేకాకుండా గృహ నిర్మాణ శాఖలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు ఇల్లు కట్టకపోయినప్పటికీ బిల్లులు మంజూరు చేయటం జరిగిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. జగనన్న కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా రెవెన్యూ అధికారులకు తెలిసే పెద్దపెద్ద భవనాలను నిర్మించారు. జిల్లా ఉన్నతాధికారులు కల్లూరు సమీపంలో నిర్మించిన జగనన్న కాలనీలో విచారణ చేపట్టి ఆక్రమ దారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.







## కీర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టూడెంట్స్‌కి భగవద్గీత బుక్స్ పంపిణీ



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం తుంబకుప్పం హైస్కూల్ నందు కీర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భగవద్గీత బుక్స్‌ను అక్కడి స్టూడెంట్స్ కి కీర్తి ఫౌండేషన్ చైర్ పర్సన్ రాణి యాదవ్ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రాణి యాదవ్ మాట్లాడుతూ, పిల్లలు భగవద్గీత చదివి మంచి తెలివితేటలకు మంచి భవిష్యత్తుకు పునాది వేయాలని రాణి యాదవ్ కొనియాడారు.

## సీఎంను కలిసిన పురాతన దేవాలయాల నిర్మాణ దాత ఎస్కే



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్ :** పురాతన దేవాలయాల పునర్నిర్మాణ ధర్మకర్త, ఇటిక నెల్లూరుకు చెందిన యస్కే వెంకట్రమణా రెడ్డి గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు.

## చికెన్ మటన్ షాపుల వద్ద శుభ్రత పాటించండి - కమిషనర్



**పలమనేరు, మేజర్ న్యూస్:** పట్టణంలో ఉన్న చికెన్ మటన్ షాపులను గురువారం పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను మరల వస్తానని వచ్చినప్పుడు చికెన్ మటన్ షాపుల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అదేవిధంగా అగరబత్తి కాలనీ వద్ద ఉన్న మా నీరు పథకం ద్వారా నిర్మించిన ట్యాంకును ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఎద్దుల సంత వార్డు సచివాలయమును సందర్శించి రికార్డులు పరిశీలించడం జరిగిందన్నారు. బాపూజీ మున్సిపల్ పార్కు నందు గడ్డి విపరీతంగా పెరిగిపోయిన కత్తిరించుటకు కటింగ్ మిషన్ ద్వారా తీసివేయబడినదని తెలిపారు. కార్యక్ర మంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, మండి సుధా, వైస్ చైర్మన్ రవి, గుల్జార్ రహీంఖాన్, మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, అసిస్టెంట్ ఇంజనీర్ రూపేష్ పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ మరియు కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులు బోధించుటకు తాత్కాలిక ప్రాతిపదికపై అతిథి అధ్యాపక పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఎంకామ్. పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55% మార్కులతో ఉత్తీర్ణులై, కామర్స్ నందు పి.హెడి, యూజీసీ నెట్/ ఏపీ సెట్ /ఏపీ స్లెట్ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అలాగే కంప్యూటర్ సైన్స్ కు ఎంటెక్ కంప్యూటర్ సైన్స్ ,ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్, ఎంసీఏ కోర్సులలో 55 శాతం మార్కులు కలిగి ఉండి, పీహెడి, యూజీసీ నెట్ /ఏపీ సెట్/ ఏపీ స్లెట్ పూర్తి చేసి, బోధన లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 31వ తేదీన ఉదయం 11 గంటలకు కళాశాలలో ధ్రువీకరణ పత్రాలతో డెమో క్లాసు ఇవ్వడానికి హాజరుకావాలని సూచించారు.

## పోలీసులను ఆశ్రయించిన మోసపోయిన బాధితులు



**పలమనేరు, మేజర్ న్యూస్:** ఇటీవల క్రొత్తగా ప్రజల్లో తెచ్చిన డాయి యాప్‌లో పలమనేరు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో, ఉన్న ప్రజలుఅధిక లాభం వస్తుందని నమ్మ బలికిన మున్సిపాలిటీ మెప్మాలో పని చేస్తున్న ఒక వ్యక్తి మహిళ గ్రూపు లీడర్ లైన ఆర్పీల వద్ద డాయి యాప్‌లో ఇన్వె స్ట్మెంట్ చేపించడం జరిగింది. సోమవారం విత్ డ్రా చేసినవారికి వారి ఖాతాలో నగదు జమ కాకపోవడంతో ఇన్వెస్ట్మెంట్ పెట్టినవారు లబోదిబోమంటూ మున్సిపల్ కార్యాలయం వద్దకు వచ్చి అనంతరం స్థానిక డిఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ విష్ణురఘువీర్, సీఐ చంద్రశేఖర్ లకు బాధితులుఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎవడో ముక్కు మొఖం తెలియని వ్యక్తి అధిక లాభం ఇస్తామంటే నగదు జమ చేసి మోసపోయామన్నారు. బ్యాంకుల్లోనికి వెళితే ఎన్ని ప్రాసెస్లు తెలుపు తారో మీకే తెలుసన్నారు. 40 రోజుల్లో రెట్టింపు అవుతుందని ఆర్పిలు తెలిపారని పోలీసులకు బాధితులు తెలిపారు. 10 కోట్ల పైన మోసపో యినట్లు బాధితులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

# మైనింగ్ డీలర్ల గగ్గోలు

**(మొదటిపేజీ తరువాయి)**

ఉపాధి పొందుతున్న కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ మీనమేషాలు లెక్కిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గూడూరు డివిజన్‌లోని మేనకూరు సెజ్‌లో నిర్వహిస్తున్న పలు ఫౌండ్రీలు ప్రత్యామ్నాయ ఏర్పట్లు చేసుకుంటున్నట్లు తెల్సింది. తమ ప్లాంట్‌లను పక్కనే ఉన్న తమిళానాడు రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెల్సింది. అప్పటి వరకు ఇతర రాష్ట్రాల నుంచి ముడి ఖనిజం దిగుమతి చేసుకుంటుండడంతో భవిషత్‌లో ఇక్కడ ఖనిజ పరిశ్రమపై ప్రభావం చూపే అవకావం ఉన్నట్లు డీలర్లు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే ఇక్కడ ఖనిజాల ఎగుమతులు గత పది సంవత్సరాల క్రితంతో పోలిస్తే సంవత్సరానికి 40 లక్షల టన్నుల నుంచి 15 లక్షల టన్నులకు పడి పోయినట్లు పేర్కొంటున్నారు. సిలికా మైన్లతో తమకు సంబంధం లేదని గనుల నుంచి తాము సేకరించుకున్న ఖనిజాలను విక్రయించుకునే హక్కును హరించడం ఎంత వరకు సమంజసం అని డీలర్లు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి వరకు తాము వ్యాపారం చేస్తూ సిలికా సరఫరా చేసిన పరిశ్రమలు చెల్లింపులు కూడ నిలిపి వేయడంతో తీవ్ర ఆర్థిక ఒడిదుడుకులు ఏర్పడినట్లు డీలర్లు పేర్కొంటున్నారు. అప్పులు ఇచ్చిన వాళ్ల ఒత్తడిలు గొంతు మీదకు వస్తుండడంతో ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గూడూరు ప్రాంతంలోని పలువురు లైసెన్స్ డీలర్లు రహస్యంగా సమావేశమై దీనిపై చర్చించు కోవడం విశేషం. ఇక్కడ చోటు చేసుకుంటున్న పరిణామాలను రాజదానిలోని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు విజయవాడ వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోపక్క మైనింగ్ లీజులు కలిగిన వ్యాపారులు సైతం వ్యాపారాలు లేక ఇబ్బందులు పడుతున్నారు, గత ప్రభుత్వంలో అన్ని మైన్లను స్వాధీనం చేసుకుని లీజుదారుల నోరుకొట్టిన విషయం విదితమే. ఈ సారి ప్రభుత్వం ఎవరి గనులు వారికి అప్పగించి అవకతవకలు లేకుండా వ్యాపారాలు చేసుకునే విధంగా నిబంధనలు మార్చి ఇస్తారని ఇప్పటికే సమాచారం వస్తున్నా కార్యరూపం దాల్చక పోవడంతో ఏమి జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఖనిజ పరిశ్రమపై భవిష్యత్‌లోనూ ఎటువంటి ఒడిదుడుకులు లేని విధంగా ఒక విధానాన్ని తీసుకువస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యకతం అవుతోంది. ఏది ఏమైనా ఇప్పటికే ఆలస్యం కావడంతో కుంటుపడిన పరిశ్రమకు త్వరతగతిన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

## డబ్బు కొట్టు.. డెప్యుటేషన్ పట్టు



**(మొదటిపేజీ తరువాయి)**

వేయడం, అలా వేసిన వాటిని ఎన్ని సంవత్సరాలైనా అలాగే ఉంచడం వెనక ఎన్నో చీకటి ఒప్పందాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఒక పక్క పశువులకు వచ్చే రోగాలకు వచ్చిరాని గోపాల మిత్రలు, ఓయస్ లు వైద్యం చేస్తుంటే ఇంకోపక్క అధికారులు ఇలా డిప్టేషన్ మాయలో ఉన్నారు. ఈ విషయం పైన వెంటనే ఉన్నతాధికారులు చర్యలు తీసు కొని పశుసంవర్ధక శాఖలో ఉద్యోగస్తుల డిప్టే షన్ రద్దు చేయాలని లేని పక్షంలో ఈ సమస్య పై రాష్ట్రస్థాయిలో ఉద్యమం చేపడతామని గ్రామీణ వ్యవసాయ పునర్నిర్మాణ అభివృద్ధి సంస్థ రి.నెం.295/2014 ప్రధాన కార్యదర్శి ఉత్తరాది గీత డిమాండ్ చేశారు. అలాగే ఈ సమస్య పైన జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయానికి సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ధరఖాస్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## తలనీలాలు వేలం పాట ద్వారా రూ. 1,25,000

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగర్‌లో వెలసిన కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆడికృతిక భక్తులు సమర్పించే తలనీలాలు సంబంధించి వేలంపాట గురువారం ఇన్స్పెక్టర్ సుమనప్రియ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వ హించారు. ఈ వేలంపాటలో చెన్నైకి చెందిన ముత్తుకుమార్ ఒక లక్ష రూ.1.25 లక్షలు వేలంపాట పాడారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక అధికారి కృష్ణనాయక్, రవియాదవ్, మురళి వాసుదేవ రెడ్డి వేలంపాట పాల్గొన్నారు.

## 27న మండల సర్వసభ్య సమావేశం

వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: వెదురు కుప్పం మండల సర్వసభ్య సమావేశం 27 ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు వెదురు కుప్పం ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు. సమావేశం ఎంపీపీ నాగరా ణి అధ్యక్షతన జరగనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశానికి మం డలస్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలన్నారు.

## పేదల బడ్జెటా ? - పెట్టుబడిదారుల బడ్జెటా ?



### సిపియం ప్రశ్న

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ని సి.పి.ఎం దేశ వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా గూడూరు లోని టవర్ క్లాక్ సెంటర్ లో గురువారం రోజు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సి.పి.ఎం. శాఖ కార్యదర్శి జోగి శివ కుమార్, పి. శ్రీనివాసులు మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణానికి 15.000 వేల కోట్ల అప్పు ప్రకటించడం దుర్మార్గం. దీన్ని గ్రాంట్ గా ఇవ్వాలని సి.పి.ఎం. పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. మంగళ వారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని, మాట్లాడుతూ విభజన చట్టంలోని ప్రత్యేక హెూదా గాలికి వదిలేసిందని. ప్రత్యేక ప్యాకేజీ కాని నిధులు లేవు. కేవలం అప్పులతో సరిపెట్టిందని, పోలవరంప్రాజెక్టు నిర్మాణానికి ప్రత్యేక నిధుల కేటాయింపు లేదు .కడప స్టీల్ ఫ్యాక్టరీ, రామాయపట్నం ఓడరేవు, విశాఖపట్నం రైల్వే జోను పూసే లేదని, విశాఖ స్టీలు ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని ప్రైవేటీకరణ చేయబోమని ప్రకటన లేదని, ప్రజా పంపిణీ వ్యవస్థ, ఆహార ధాన్యాలు, ఎరువులు , పెట్రోలు, డీజీలు, గ్యాస్ సబ్సిడీలపై కోత విధించడం దుర్మార్గం. ఇది ధరలు మరింత పెరిగేందుకు తోడ్పడుతుంది. నిత్యవసర వస్తువుల ధరల తగ్గింపు పై చర్యలు లేవు అంగన్వాడి,ఆశ తదితర స్కీముల బడ్జెట్లో కోత విధించారని, ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపు పెంచకపోవడం ఘోరం ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం ద్వారా 50వేల కోట్ల రూపాయలు సేకరి స్తామని ప్రకటించడం మరింత ప్రైవేటీక రణకు పూనుకోవడమే ఇది సామాన్య ప్రజల వ్యతిరేక బడ్జెట్ .సంపన్న వర్గాలకు కూడిన చేసే బడ్జెట్ ఊడిగం చేసే బడ్జెట్ రాష్ట్రంలోని టి.డి.పి ప్రభుత్వం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి భజన చేయడం మానుకొని విభజన చట్టంలోని హామీలను అమలు జరిపేందుకు నిధులు రాబట్టేందుకు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం నాయకులు బి.వి.రమణయ్య, యస్.సురేష్, పుట్టా శంకరయ్య, చంద్రయ్య, యస్కె.మున్నా తదితరులు పాల్గొన్నారు.

## మిట్టపాలెం సమస్యలు పరిష్కరించండి



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని మిట్టపాలెంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు గురువారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఆ ప్రాంతవాసులు సందీప్, విజయ్ కుమార్, సుధాకర్ తదితరులు మాట్లాడుతూ మిట్టపాలెంలో వీధి దీపాలు వెలగడం లేదన్నారు. కాలువల్లో మురుగుతీయక, వీధుల్లో చెత్తను తొలగించక పోవడంతో దోమలు అధికమవుతున్నాయన్నారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన కమిషనర్ వెంకటేశ్వర్లు సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో జీ.సాయితరుణ్, నరసింహ, బాలయ్య, సురేష్, రవి ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### – బాలాయపల్లి ఎస్ఐ షేక్. మహబూబ్ సుభాని

**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** సైబర్ నేరాల పట్ల ప్రజలు, యువత అవగాహన కలిగి ఉండాలని బాలాయపల్లి ఎస్ఐ షేక్ మహబూబ్ సుభాని అన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ



ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచిత వ్యక్తులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కెవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించ వద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఇంటర్నెట్‌ను పరిమితికి మించి వాడకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులు కాజేస్తున్నారని అన్నారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని తెలిపారు. తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయ మాటలు చెప్తూ బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, రుణాలు ఇస్తామని, ఇతరత్రా ఆశచూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని తెలిపారు. అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించ రాదని తెలిపారు.

## ఈఓను కలసిన కమిషనర్



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె శ్యామలరావు ను నగరపాలక సంస్థ కమిషనర్ నారపురెడ్డి మౌర్య కలిశారు. ఇటీవల నగర పాలక సంస్థ కమిషనర్‌గా నారపురెడ్డి మౌర్య బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు బుధవారం ఈవో ఛాంబర్‌లో ఆయనను పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



తిరుమల, మేజర్ న్యూస్: తిరుమల నుంచి తిరుపతికి వెళ్తుండగా ఫుల్ లోడ్‌తో కూడిన లారీ బోల్తా.లారీ నుండి చక్రాలు విడిపోవడంతో ఒక్కసారిగా బోల్తా పడిన లారీ.ఈ ఘటనలో లారీ డ్రైవర్ తీవ్రంగా గాయపడినట్లు సమాచారం.ఈ ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఇతర వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందంటున్న స్థానికులు.

## ఇద్దరికీ పీహెచ్ మేస్త్రీలుగా పదోన్నతి

చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్: నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో ఇద్దరికీ పిహెచ్ మేస్త్రీలుగా పదోన్నతి పత్రాలను నగర మేయర్ ఎస్. అముద అందించారు. ప్రజారోగ్య విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్లలో సీనియారిటీ జాబితా ప్రకారం నగర కమిషనర్ డా. జె అరుణ కౌన్సిలింగ్ నిర్వహించారు. సీనియారిటీ, ధృవపత్రాల పరిశీలన అనంతరం పీహెచ్ వర్కర్లుగా ఉన్న ఎస్ బాబు, కె.చిన్నబాబు లను అందుబాటులో ఉన్న ఖాళీల మేరకు



పీహెచ్ మేస్త్రీలుగా పదోన్నతి కల్పిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను గురువారం మేయర్ చేతుల మీదుగా వారికి అందించారు. కార్యక్రమంలో మేనేజర్ గోపాలకృష్ణ వర్మ పాల్గొన్నారు.

## విధిగా హెల్మెట్లు వాడండి.. ప్రాణాలు కాపాడుకోండి

### – శ్రీకాళహస్తి డిస్పి ఉమామహేశ్వర్ రెడ్డి




శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: ప్రతి ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లు ధరించి, తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని శ్రీకాళహస్తి డిఎస్పి ఉమామహేశ్వర్ రెడ్డి కోరారు. భారత్ స్కౌట్స్ అండ్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ఆర్ పి బి ఎస్ బాలుర ఉన్నత పాఠశాల, పాఠశాల నుండి అవగాహనా ర్యాలీని అయన ప్రారంభించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల బాబు అగ్రహారం, సరస్వతి బాయ్ పురపాలక ఉన్నత పాఠశాలకు చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ర్యాలీలో పాల్గొని, ప్లకార్డులు చేత పట్టి ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లు వాడాలని నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పి ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుండి తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లు ధరించాలని, లేకుండా పట్టుబడితే పోలీసులు చర్యలు తీసుకుంటారని అన్నారు. వాహనదారులు హెల్మెట్లను ధరించడం సామాజిక భాధ్యతగా గుర్తించుకోవాలని కోరారు. ఎంఈఓ భువనేశ్వరి మాట్లాడుతూ హెల్మెట్లపై ప్రజలకు అవగాహన కల్పించడం పట్ల భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లను అభినందించారు. అందరూ హెల్మెట్లు విధిగా ధరించాలని, హెల్మెట్లు లేకుం డా వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోయి, వారి కుటుంబ సభ్యులు అనాథలుగా మార్చుతున్నారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, సహాయ కమీషనర్ పార్వతి, యూత్ చైర్మన్ ఎస్ కె ఆజారుద్దీన్, స్కౌట్ మాస్టర్లు గోపాలకృష్ణ, వెంకటరమణ, యోగానందం, ధనుష్, సుబ్రహ్మణ్యం, గైడ్ కెప్టెన్ పద్మావతి, నిర్మల, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న జాతీయ నాయకుల వేషధారణలు




శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం ఆర్ పి బి ఎస్ జెడ్ పి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని విద్యార్థులతో నిర్వహించారు. భారతదేశంలో సంస్కృతి సాంప్రదాయాలను వివిధ కుల మతలను ఏకం చేస్తూ భిన్నత్వంలో ఏకత్వం అని నినాదంతో నేడు విద్యార్థుల్లో ఐకమత్యం విద్యార్థుల్లో వినోదంతో పాటు విజ్ఞానం పెంపొందించేందుకు శిక్ష సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులను వివిధ రూపాలలో పలు రాష్ట్ర భాషలను ఏకం చేసే విధంగా ముస్తాబు చేసి భారతదేశ చిత్రపటం ఆకారంలో విద్యార్థుల్ని కూర్చోబెట్టి కార్యక్రమాన్ని అత్యంత అద్భుతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం ప్రా రంభించి నాలుగేళు పూర్తయిన సందర్భంగా ఈనెల 22 నుంచి29వ తేదీ వరకు విద్యార్థులకు చదువుతో పాటు అన్ని అంశాలపై విజ్ఞానం అందించడంతో పాటు సామాజిక బాధ్యతను పెంచే విధంగాశిక్షా సప్తాహ్ కార్యక్రమం పేరిట విద్యాశాఖ నూతన కార్యక్రమానికి శ్రీకారం చేపట్టి,ఈనెల 22 నుంచి29వ తేదీ వర ఏడు రోజుల పాటు పాఠశాలల్లో శిక్ష సప్తాహ కార్యక్రమం నిర్వహించమని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయడంతో తమ పాఠశాలలో గత నాలుగో రోజులుగా విద్యార్థులకు వివిధ రకాల ఆటలు ఆడించడంతో పాటు, విజ్ఞానాన్ని పెంచేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నేడు విద్యార్థుల్లో ఐకమత్యం విద్యార్థుల్లో వినోదంతోపాటు విజ్ఞానం పెంపొందించేందుకుశిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత దేశంలోని వివిధ రకాల భాషలు వివిధ రకాల సాంప్రదాయాలను ఏకంచేసే విధంగా భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంపై విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భారతమాత వివిధ రాష్ట్రాలకు చెందిన పలు భాషలు మాట్లాడే వ్యక్తులు వేషధారణలు, రైతన్నల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## చీమనపల్లిలో వీరభద్రేశ్వరస్వామిని దర్శించుకున్న భువనమ్మ



శాంతిపురం, మేజర్ న్యూస్: కుప్పం నియోజకవర్గం పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురం మండల పరిధిలోని చీమనపల్లిలో నారా భువనేశ్వరికి నాయకులు పార్టీ కార్యకర్తలు,తెలుగు మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని వీరభద్రేశ్వర స్వామి ఆలయం వద్ద భువనమ్మకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం భువనమ్మకు అర్చకులు తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనాలు అందించారు.

## ఆరోగ్యమైన భూమితోనే అధిక దిగుబడులు

### ఏడిఏ భాస్కరయ్య



**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** సాగు భూములు ఆరోగ్యంగా ఉంటేనే పంటలలో అధిక దిగుబడి వస్తాయని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఏడిఏ భాస్కరయ్య తెలిపారు. బాలాయపల్లి మండలం ఊట్లపల్లి లో 'ఆత్మ' సహకారంతో ప్రకృతి వ్యవసాయంపై ఆయన శిక్షణ ఇచ్చారు. అవసరానికి మించి భూములకు రైతులు రసాయనిక ఎరువులు, కలుపు మందులు వాడకం వలన భూములు జవజీవాలను కోల్పోతున్నాయని వివరించారు. దీనివలన భూములు నిర్జీవమై, మునుముందు సాగుకు పనికి రాకుండా పోతాయని అన్నారు. ఈ పరిస్థితుల నుండి గట్టెక్కడానికి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంతో, భూమి, పంటలు, ప్రజలు, పర్యావరణం ఆరోగ్యంగా ఉంటాయన్నారు. పంటల సాగులో ఆచరించవలసిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, జీవామృతం, కషాయాల తయారీపై ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ విభాగం మాస్టర్ ట్రైనర్ మల్లికార్జున రైతులకు వివరించారు. జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఏఓ వేణుగోపాలరావు వరి సాగులో చేపట్టవలసిన మేలైన సాగు పద్ధతులు గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి శిరీషా నేల ఆరోగ్యాన్ని కాపాడుటకు వ్యవసాయ శాఖ చేపడుతున్న చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో రైతులతో పాటు గ్రామ సర్పంచ్ సుధాకర్ బాబు , వ్యవసాయ సహాయకులు సలీం, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ స్వర్ణలత పాల్గొన్నారు.

# పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించండి

### డీఆర్ఓ పుల్లయ్య

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం చర్యలు చేపట్టాలని డిఆర్ఓ బి.పుల్లయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా సచివాలయంలోనీ సమావేశపు మందిరంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనలో భాగంగా నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కారంపై వివిధ శాఖల వారిగా తీసుకున్న చర్యలను డిఆర్ఓ, డ్వామా పిడి ఎన్.రాజశేఖర్‌తో కలిసి సమీక్షించారు. డీఆర్ఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలో భాగంగా అందిన అర్జీల పరిష్కారంపై సమీక్షించడం జరుగుతున్నదని ఎక్కువగా అర్జీలు అందిన రెవెన్యూ, పిఆర్, డిఆర్డిఏ, విద్యా, పోలీసు, సంబంధితశాఖల అధికారులు బృందాలను ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు. అర్జీదారుల సమక్షంలో సమస్య పరిష్కారం కొరకు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిష్కరించాలని, అర్థవంతంగా అర్జీ దారునికి ఎండార్స్మెంట్ ఇవ్వాలని, ఆర్థికపరమైన అంశాల విషయంలో ఉన్నతాధికారులకు పంపాలన్నారు. అర్జీలకు సంబందించి తీసుకున్న చర్యలను 12 కాలమ్స్ తో కూడిన నివేదికను ప్రతి శాఖ వారు కలెక్టరేట్ కు అందిస్తూ ప్రతి అర్జీదారునికి ఇచ్చిన ఎండార్స్మెంట్ కాపీని కూడా జత చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్‌పి ఆరిపుల్లా, జడ్పీ సీఈఓ గ్లోరియా పిఆర్, ఆర్ అండ్‌బి ఎస్ఈలు చంద్రశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, డిఎంహెచ్ ఓ డా.ప్రభావతీ దేవి, డిఎల్‌డిఓ రవి కుమార్ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో మేఘాలయ హైకోర్టు ప్రదాన న్యాయమూర్తి జస్టిస్ వైద్యనాదన్, తిరుపతి కమిషనర్ మౌర్య తిరుపతి మేయర్ శిరీష, మైసూరు మహారాణి ప్రమోద దేవిలు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.









# నిత్యాన్నదానానికి రూ.10 లక్షలు విరాళం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం నిత్య అన్నదాన ట్రస్టుకు డాక్టర్ పిసి.రాయులు రూ.10లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు గురువారం ఈఓ జే.శ్యామలరావును కలసి విరాళం చెక్కును అందజేశారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని సేవా కార్యక్రమాలలో భాగంగా టీటీడీకి విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు.



# ఘనంగా ఎస్వీఎంసీ 64వ వ్యవస్థాపక దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వి మెడికల్ కాలేజ్ 64వ వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వైద్య ప్రముఖులు, వైద్యాధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శేఖరన్ మాట్లాడుతూ ఈ కళాశాలలో చదువుకున్న ప్రతి వైద్య విద్యార్థి దేశ విదేశాల్లో గొప్ప వైద్య సేవలు అందిస్తూ, కళాశాలకు ఎంతో వన్నె తెచ్చి పెట్టారని తెలిపారు. ప్రపంచ స్థాయిలో పేరుగాంచిన ఎస్వీ వైద్య కళాశాలలో చదివేందుకు అవకాశం వచ్చిన వైద్య విద్యార్థులు ఎంతో అదృష్టంగా భావించాల న్నారు. ప్రతి ఒక్క వైద్య విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఫౌండేషన్ డే ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ శశికాంత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పంపిన సందేశాన్ని చదివి అందరికీ వినిపించారు. అందులో ముఖ్యంగా వైద్యానికి, వైద్య విద్యకు ఎనలేని సేవలు అందిస్తున్న వైద్యులకు, దేశ ప్రధాన నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, వైద్యానికి, వైద్య విద్యకు, వైద్య పరిశోధనలకు పెద్దపీట వేసినట్టు వైద్య శాఖ మంత్రి సందేశాన్ని తెలియజేశారు. అనంతరం 1964 బ్యాచ్‌కి సంబంధించిన వైద్యాధికారులు డాక్టర్ ప్రేమానంద ధూమపానం, శ్వాసకోస వ్యాధుల్లో వస్తున్న ఇబ్బందులు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో వైద్యులకు, వైద్య విద్యార్థులకు, వైద్య సిబ్బందికి క్లుప్తంగా వివరించారు. వైద్య కళాశాల ప్రాంగణంలో వైద్యుల కొరకు పునర్నిర్మానించిన ఫ్యాకల్టీ క్లబ్‌ను ప్రారంభించడంజరిగినది. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా వైద్యులు వైద్యాధికారులందరూ కలిసి వైద్యకళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రసూతి వైద్యశాల సూపరిం టెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, రుయా ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, డిప్యూటీ సూపరిం టెండెంట్ డాక్టర్ సుబ్బారావు, ఎస్వీ వైద్య కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్, డాక్టర్ డి.ఎస్ మూర్తి, డాక్టర్ శీనయ్య,డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ చలపతి రెడ్డి, డాక్టర్ హరిబాబు,డాక్టర్ శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ పాహీం, ఏపీ ఎన్జీవోస్ పట్టణ అధ్యక్షులు సురేష్‌బాబు, ఏపీమెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏటుకూరి గిరిబాబు, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ వైద్యులు, వైద్య విద్యార్థులు, వైద్యసిబ్బంది, పిఆర్ఓ వీరకిరణ్ పాల్గొన్నారు.



# డ్వాక్రా మహిళలకు రూ.1.10 కోట్లు చెక్కును అందజేత

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** బడుగుమాకులపల్లిలో మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో నారా భువనేశ్వరి స్త్రీనిధి కింద మఠం గ్రామ పంచాయతీలోని 137 మంది మహిళలకు స్వయం ఉపాధికోసం రూ. 1.10కోట్లు చెక్కును డ్వాక్రా మహిళలకు అందించారు. భువనమ్మ మాట్లాడుతూ నేను నిజం గెలవాలి కార్యక్రమం నిర్వహించినప్పుడు మీరు నాపై చూపిన ప్రేమ, గౌరవం నన్ను ఈరోజు ఇక్కడికి తీసుకొచ్చింది. చంద్రబాబుపై మీరు గత 40 సంవత్సరాలుగా పెట్టుకున్న నమ్మకానికి మా కుటుంబం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. చంద్రబాబును మీ నియోజకవర్గం నుండి గెలిపించి ముఖ్యమంత్రిని చేసినందుకు కృతజ్ఞతలు. చంద్రబాబును 53రోజులు రాజమండ్రి జైల్లో నిర్బంధించినప్పుడు ప్రజల సంక్షేమాన్ని చూసుకునే చంద్రబాబు కోసం, భావితరాల భవిష్యత్తు కోసం అందరూ పోరాడారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దించి, ప్రజా ప్రభుత్వాన్ని తీసుకొచ్చారు. నేను ముఖ్యమంత్రి భార్యగా ఇక్కడికి రాలేదు మీలో ఒక మహిళగా ఇక్కడికి వచ్చాను. ప్రజా ప్రభుత్వంలో మహిళలు ధైర్యంగా ఉండొచ్చు... గత పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. రాష్ట్ర మహిళలకు ప్రజాప్రభుత్వంతో స్వాతంత్ర్యం వచ్చింది...ప్రతి మహిళకు నా కృతజ్ఞతలు. చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో ముందుగానే ఆలోచించి హైదరాబాద్‌కు ఐటీని తెచ్చారు. నేడు ఐటీ లక్షలాది కుటుంబాలకు ఆర్థిక వనరుగా మారింది. రాష్ట్ర విభజన అనంతరం రాజధాని నిర్మించేందుకు, పరిశ్రమలు తెచ్చేందుకు ఎంతో శ్రమించారు.. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ రాష్ట్ర రాజధాని, అభివృద్ధి పనులను విధ్వంసం చేసింది. చంద్రబాబు రానున్న కాలంలో మన రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళతారు ప్రజలంతా సంతోషంగా ఉంటారు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు అని నేను నమ్మకంతో చెప్పగలను అన్నారు. 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు అన్న క్యాంటీన్, మహిళలకు ఊతమందించేలా మరిన్ని పథకాలు అమలు చేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం మూసేసి పేదల పొట్టి కొట్టింది. ఆగష్టు 15న చంద్రబాబు అన్న క్యాంటీన్లను తెరచి, పేదల కడుపు నింపుతారు. రాష్ట్రంలో ఏ అభివృద్ధి జరిగినా అది చంద్రబాబు వల్లనే జరుగుతుంన్నారు. కుప్పం నియోజకవర్గం చంద్రబాబుకు ఓ వరం చంద్రబాబు కూడా కుప్పం ప్రజల పట్ల ప్రత్యేకమైన ప్రేమ కలిగి ఉంటారు. చంద్రబాబును తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్న కుప్పం ప్రజలందరికీ నా ధన్యవాదాలు కృతజ్ఞతలు. కుప్పం నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాల్లో మేం మీకు తోడై ఉంటాం అని హామీ ఇస్తున్నాను. చెక్కు పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఏజీఎం ప్రకాష్, కుప్పం నియోజకవర్గ మేనేజర్ శ్రీకృష్ణ శరత్, పీడీ డీఆర్డీయే తులసి తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృతి వర్సిటీలో
# వ్యాఖ్యానమాల ప్రారంభం



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో గురువారం మహామహోపాధ్యాయ పట్టాభిరామశాస్త్రి వ్యాఖ్యానమాల కార్యక్రమాన్ని ప్రముఖ రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేదభారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొ.ఆర్.వి.వి. అవధానులు ముఖ్య అతిథిగా విచ్చేయగా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తితో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేసి, 2024 వ్యాఖ్యానమాలను ప్రారంభించారు. ప్రొ.అవధానులు మీమాంసా న్యాయ సూత్రాలు, కంప్యూటర్స్ అనే అంశంపై ప్రసంగించారు. మీమాంస శాస్త్రంలో కాన్సెప్ట్స్ ఏవైతే ఉన్నాయో వాటిని కంప్యూటర్ ప్రోగ్రామింగ్ ద్వారా ఏ విధంగా మనం ఆధునికతరానికి ఒక ప్రోగ్రామింగ్ స్ట్రక్చర్ లో అందించాల్సిన అవసరం ఉందో వివరించారు. సీఢాక్, బెంగళూరు బృందం ఇన్చార్జ్ డా.ఎస్.బి సుదర్శన్ మాట్లాడుతూ ఆధునిక యుగంలో టెక్నాలజీ ద్వారా శాస్త్రజ్ఞానాన్ని ఆధునిక తరంగానికి అందించడం ఎంతో ముఖ్యమన్నారు. సభాధ్యక్షులు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ పట్టాభిరామశాస్త్రి వ్యాఖ్యానమాల ద్వారా శాస్త్రాల్లో ఉన్న అనేక వైజ్ఞానిక అంశాలను ఆధునిక టెక్నాలజీతో కలిపి విద్యార్థులకు వివరించాలనే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నమని తెలిపారు. ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు కూడా శాస్త్రాల్లో ఇన్నోవేటివ్ థాట్స్ ని తీసుకొచ్చి వర్క్ చేయించడం జరిగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్ల, ఈ కార్యక్రమంలో దర్శన డీన్ ప్రొ.విష్ణుభట్టాచార్యులు, డాక్టర్ ఓపిజి కళ్యాణ్ శాస్త్రి, విశ్వవిద్యాలయంలోని భిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు రీసెర్చ్ కలర్స్ పాల్గొన్నారు.

## కర్లగట్టలో మహిళలతో
# భువనమ్మ ఆత్మీయ సమావేశం



**శాంతిపురం, మేజర్ న్యూస్:** : కర్లగట్ట గ్రామానికి చేరుకున్న నారా భువనేశ్వరి మొదట గ్రామంలోని ధర్మరాజుల స్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు, మహిళలకు పలకరిస్తూ మీరందరూ ఎలా ఉన్నారని అడిగారు, చంద్రబాబును మీరు 8సార్లు ఎమ్మెల్యేగా చేశారు. 4 సార్లు ముఖ్యమంత్రి అయ్యేందుకు ఆయన వెనుక నిలబడ్డారు.రాష్ట్రం మొత్తం చంద్రబాబుకు ఒక్కటే...ఏ ప్రాంతమూ ఎక్కువ, తక్కువ కాదు అని,చంద్రబాబు పాలనలో సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలందరికీ సమానంగా అందించారు అని తెలియజేశారు.మారుమూల గ్రామం నుండి మహిళలను ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు అనేక విధాలుగా సౌకర్యాలు గతంలో చంద్రబాబు అందించారు అని వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది అని అందుకే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారన్నారు.జనసేన, బీజేపీ పార్టీ నేతలను టీడీపీ నేతలు, కార్యకర్తలు కలుపుకు పోవాలి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలు చంద్రబాబు పాలనలో ఏమేమి అందించారో గుర్తు పెట్టుకున్నారు. వైసీపీ పాలనలో రద్దు చేసిన పథకాలపై వారికి అవగాహన వచ్చింది. 2024 ఎన్నికల్లో మహిళల సంక్షేమం కోసం మహిళలు కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారు.వైసీపీ పాలనలో అన్ని శాఖల్లో దోచుకుతిన్నారు. రాష్ట్ర ప్రజలకు నామమాత్రపు పథకాలు అందించి మోసం చేశారు. వైసీపీ హయంలో చంద్రబాబు, మా కుటుంబం, కార్యకర్తలు, నాయకులు అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. అందుకే 2024 ఎన్నికల్లో స్పష్టమైన తీర్పును ఇచ్చారు. పార్టీకోసం నందం సుబ్బయ్య, తోట చంద్రయ్యలు జై వైసీపీ..జై జగన్ అని అనలేదని వైసీపీ కార్యకర్తలు పీక కోసి చంపేశారు. పార్టీ కోసం ప్రాణాలు అర్పించారే తప్ప వైసీపీకి మన కార్యకర్తలు ఎక్కడా లొంగలేదు. పూతలపట్టులో హంసవేణి అనే మహిళ మంచినీరు అడిగినందుకు వైసీపీ నాయకులు కళ్లు పీకేశారు. కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తారు. మీ నియోజకవర్గానికి పరిశ్రమలు తెస్తారు, అభివృద్ధి చేస్తారు.మీ గ్రామంలో 50 ఎకరాల్లో కేంద్రీయ కృషి విజ్ఞాన కేంద్రాన్ని చంద్రబాబు తెస్తున్నారు. రైతులకు దీన్ని పూర్తిస్థాయిలో త్వరలోనే అందుబాటులోకి తెస్తారు. చంద్రబాబు రైతుల కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. పోలవరం పూర్తిచేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు, నదులను అనుసంధానం చేస్తున్నారు. కుప్పం నియోజకవర్గం మా కుటుంబానికి చాలా అండగా నిలబడింది.మీ రుణం తీర్చుకోవాలి, మిమ్మల్ని నేరుగా కలిసి, మీకు కృతజ్ఞతలు తెలపాలనే ఉద్దేశంతో మీ ముందుకు వచ్చాను.మీ కష్టసుఖాల్లో నేను మీకు తోడుగా ఉంటానని, మీ సమస్యలను పరిష్కరించేందుకు నా శాయశక్తులా ప్రయత్నిస్తానని హామీ ఇస్తున్నారు.కర్లగట్ట గ్రామాస్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ డాక్టర్ సురేష్ మండల నాయకులు విశ్వనాథ నాయుడు జనార్దన్ రెడ్డి ఉయ్యాల జయరాం రెడ్డి మనీ నాగరాజు విజయ్ శ్రీరాములు లోకేష్ సుధాకర్ కే చంద్ర రెడ్డి కృష్ణారెడ్డి ఈ రమేష్ అనసూయ కళావతి పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్లమెంటు సమావేశంలో మాట్లాడుతున్న చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు

- జల జీవన్ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైన వైసీపీ సర్కార్
- గ్రామీణ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చలేని మాజీ సీఎం జగన్
- జేజేయం స్కీం అమలు పై కేంద్ర ప్రభుత్వాన్ని వివరాలను కోరిన చిత్తూరు ఎంపీ
- జేజేయం పథకాన్ని అమలు చేసేందుకు సంపూర్ణ సహకారాన్ని అందించాలని మోడీ సర్కార్ను కోరిన ప్రసాద్ రావు



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**

దేశంలోని ప్రజలందరికీ రక్షిత మంచినీటిని అందించాలనే ముఖ్య ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జల జీవన్ మిషన్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో అమలుపరచడంలో గత వైసీపీ సర్కార్ పూర్తిగా విఫలమైంది జాతీయ స్థాయిలో చూస్తే 76 శాతానికి పైగా లబ్ధిదారులు జేజేఎం పథకాన్ని దేశవ్యాప్తంగా సద్వినియోగం చేసుకుంటే ఏపీలో కేంద్రం ఇచ్చిన లక్ష్యాన్ని ఎందుకు చేరుకోలేకపోయింది మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎందుకు చొరవ చూపలేకపోయారు. అన్న అంశాలు లోక్ సభ సాక్షిగా గురువారం బట్టబయలయ్యాయి. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు జల జీవన్ మిషన్ పథకానికి సంబంధించి, వివరాలను కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. జేజేయం పథకానికి సంబంధించి ప్రయోజనాలేంటో తెలియజేశాయి.కేంద్ర జనవనరుల శాఖ మంత్రి ఇచ్చిన వివరణ దీనికి అద్దం పట్టింది.ప్రశ్నోత్తరాల సమయంలో లోకసభ స్పీకర్ ఓం బిర్లా అందించిన అవకాశాన్ని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చక్కగా సద్వినియోగం చేసుకొని 46వ ప్రశ్న సందర్భంగా జల జీవన్ మిషన్ పథకానికి సంబంధించి, గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో జేజేయం పథకాన్ని ఏ మేరకు సద్వినియోగం చేసుకుందో కేంద్ర ప్రభుత్వం అందించిన సహాయ సహకారాలు ఏంటి అన్న అంశాలను తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జల్ జీవన్ మిషన్ పథకం ముఖ్య ఉద్దేశాన్ని గత వైసిపి ప్రభుత్వం ఎందుకు విస్మరించింది, జగన్ సర్కార్ హయాంలో ఏపీలో ఏ మేరకు జేజేఎం పథకాన్ని అమలు చేశారు. దీనికి సంబంధించి గ్రామీణ ప్రాంతాలలో జేజేయం ఎలాంటి ఫలితాన్ని ఇచ్చింది వెనుక బడిన గ్రామీణ ప్రాంతాలలో చాలామంది మహిళలు సుమారు మూడు కిలోమీటర్ల నుంచి త్రాగునీటిని తెచ్చుకునేవారు. దాన్ని పరిమితినేమైనా తగ్గించారా అదే సమయంలో జల జీవన్ మిషిన్ కి సంబంధించి ఆడిట్ ఏమైనా జరిగిందా అప్పటి వైకాపా సర్కార్ జేజేయంకు అందించవలసిన నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఏ మేరకు అందించింది వీటికి సంబంధించిన వివరాలను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు. కేంద్ర ప్రభుత్వం అందించే వివరాలను అనుసరించి, తాను భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటానని ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పీకర్ కు తెలియజేశారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ కు జల జీవన్ మిషన్ చాలా అవసరమని, దీన్ని తాము అన్ని విధాల సద్వినియోగం చేసుకుంటామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.చిత్తూరు పార్లమెంటు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే జలజీవన్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా జేజేఎం పథకాన్ని ఏపీలో కొనసాగించేందుకు కావలసిన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు.కేంద్ర మంత్రి ఇచ్చిన వివరణకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సంతృప్తి వ్యక్తం చేశారు.

# "హై-అల్టిట్యూడ్ బెలూన్ శాటిలైట్‌ను ప్రారంభించడం చాలా గర్వకారణం

- నార్ల్ భాగస్వామ్యంతో హై-అల్టిట్యూడ్ బెలూన్ శాటిలైట్ ప్రాజెక్ట్ ప్రారంభం
- ప్రో-చాన్స్‌లర్ విష్ణు మంచు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:**

మోహన్ బాబు విశ్వవిద్యాలయం జాతీయ వాతావరణ పరిశోధన ప్రయోగశాలతో కలిసి హై-అల్టిట్యూడ్ బెలూన్ శాటిలైట్‌ను ప్రారంభించి ఒక ప్రముఖ మైలురాయిని సాధించింది. 2023 నవంబర్ లో ప్రారంభమైన ఈ ప్రయోగాత్మక ప్రాజెక్ట్ మోహన్ బాబు విశ్వవిద్యాలయం ను అంతరిక్ష సాంకేతికత, వాతావరణ పరిశోధనలలో అగ్రగామిగా నిలిపేలా చేస్తోంది. మోహన్ బాబు విశ్వవిద్యాలయం విద్యార్థులు , అధ్యాపకులకు అంతరిక్ష సాంకేతికత , వాతావరణ శాస్త్రంలో ప్రాక్టికల్ అనుభవం కల్పి ఇస్తున్నదని చెప్పారు. యువతరాన్ని శాస్త్ర అంతరిక్ష అన్వేషణల పట్ల ప్రేరేపించడానికి కమ్యూనిటీ అవుట్ రీచ్ ప్రోగ్రామ్ ల ద్వారా శాస్త్రజ్ఞుల మరియు ఇంజనీర్ల నేటి మరియు రేపటి తరం పట్ల ఆసక్తిని పెంపొందిస్తుంది. అంతరిక్ష పరిశ్రమలో ఉన్న ఉద్యోగాలకు వారికి సిద్ధం చేస్తుంది.ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య లక్ష్యం వాతావరణ డేటాను సేకరించి, వాతావరణ అంచనాలు ,విపత్తు నిర్వహణను మెరుగుపరచడం, అలా జీవాలను కాపాడటానికి తోడ్పడమని యూనివర్సిటీ వర్గాలు తెలుపుతున్నాయి.. వివిధ ఇంజనీరింగ్ శాఖల నుండి 25 మంది విద్యార్థులను ఎంపిక చేసి ప్రత్యేకమైన బృందాలను ఏర్పాటు చేశారు. ఎం ఈ ఆర్ ఎల్ తో భాగస్వామ్యం ద్వారా, మోహన్ బాబు విశ్వవిద్యాలయం ఈ ప్రయోగాన్ని కేవలం 1.5 లక్షల రూపాయల వ్యయంతో సాధించగలిగింది. ఈ తక్కువ ఖర్చు విధానం ఇతర విశ్వవిద్యాలయాలకు ఒక ప్రామాణికంగా మారుతుంది . అంతరిక్ష పరిశోధనలో "హై-అల్టిట్యూడ్ బెలూన్ శాటిలైట్ ను ప్రారంభించడం చాలా గర్వకారణం. నాయకత్వాన్ని సూచిస్తుంది. ఈ విజయంపై ప్రో-చాన్స్ లర్ విష్ణు మంచు మాట్లాడుతూ: "హై-అల్టిట్యూడ్ బెలూన్ శాటిలైట్ ను ప్రారంభించడం చాలా గర్వకారణమని, మోహన్ బాబు విశ్వవిద్యాలయం యొక్క అంతరిక్ష పరిశోధన మరియు విద్యా అత్యుత్తమతకు అంకిత భావాన్ని తెలియజేస్తుంది. ఈ మైలురాయి అంతరిక్ష ఆవిష్కరణలో మోహన్ బాబు విశ్వవిద్యాలయం యొక్క పాత్రను సూచిస్తుంది." అని ప్రో-చాన్స్ లర్ విష్ణు మంచు అన్నారు. ఎంఎఆర్ఎల్, ఒక ప్రముఖ పరిశోధన సంస్థగా, శాటిలైట్ రూపకల్పన, పరీక్ష మరియు ప్రయోగాల్లో తన సాంకేతిక నైపుణ్యాలు మరియు అనుభవాన్ని అందిస్తుంది. ఈ సహకారం ఆవిష్కరణ మరియు జ్ఞాన మార్పిడికి ఒక ఫలవంతమైన వేదికగా నిలిచి, మిషన్ విజయంలో మార్గదర్శకంగా ఉంటుంది. భాగస్వామ్యం భారతదేశం అంతరిక్ష పరిశోధనలో ముఖ్యమైన ముందడుగు వేయిస్తుంది. ఇది భవిష్యత్ తరాలను ప్రేరేపించడం, శాస్త్రీయ ఆవిష్కరణను నడిపించడం మరియు భారతదేశం అంతరిక్ష అన్వేషణలో ఒక ప్రధాన ఆటగాడిగా నిలిచే అవకాశం కల్పిస్తుంది.

## గుత్తి రాజారావుకు సీఎం చిత్రపటం బహూకరణ



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: చేనేత జౌళి శాఖ జోనల్ అధికారి గుత్తి రాజారావుకు జిల్లా అధికారి పిచ్చేశ్వరరావు సమక్షంలో గురువారం ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటాన్ని జాతీయ చేనేత దేవాంగ నాయకులు గుత్తి త్యాగరాజు బహూకరించారు. జిల్లాలో చేనేత కార్మికులకు అండగా నిలవాలని కోరారు. ఇందులో శ్రీనివాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



చౌడేపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని తెల్లనీళ్లపల్లి గ్రామానికి చెందిన నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గువ్వల కేశవ రెడ్డి సహకారంతో మండల పార్టీ అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (బిట్టి) చేతుల మీదుగా పరికిదొన క్లస్టర్ లోని ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు, మరియు స్టేషనరీ వస్తువులు అందజేసినట్లు పాఠశాల వివరాలు తెల్లనీళ్ల పల్లి, నాగిరెడ్డిపల్లె, బత్తలాపురం సామిరెడ్డి పల్లె మల్లెలవారి పల్లె, సింగిరిగుంట పరికదొన, విద్యార్థులు మొత్తము 200 స్టేషనరీ విలువ ఒకలక్షాయాభైవేలు ఉంటుందని ఎం.ఈ.ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కేశవరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తెల్లనీళ్లపల్లి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యంకు డాక్టరేట్



తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం పరిశోధక విద్యార్థి కే. సుబ్రహ్మణ్యం కు డాక్టర్ ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఎం. దాంలా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొఫెసర్ ఎన్ పద్మ పర్యవేక్షణలో ఏ స్టడీ ఆఫ్ జాతి భేద సప్తాల సహిత శతరాగరత్నమాలిక ఆఫ్ శ్రీమాన్ తిరుమల నల్లాన్ చక్రవర్తి వెంకటనారాయణ చార్యులు అనే అంశంపై పరిశోధక గ్రంధాన్ని వర్సిటీకి సమర్పించినందుకు డాక్టర్ను ప్రధానం చేసినట్లు వెల్లడించారు. సుబ్రమణ్యం కు డాక్టర్ రావడం పట్ల పలువురు సంగీత కళాకారులు, ఆచార్యులు ఎస్వీ సంగీతం నృత్య కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అభినందనలు తెలిపారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం డీ ఎం పురం పంచాయతీలో ఉన్న డీ.ఎం.పురం ఉన్నత పాఠశాలలో గురువారం శిక్షా సప్తాహ్ కార్యక్రమం లో 4వరోజు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హెచ్.ఎం కేశవులు అధ్యక్షతన విద్యాప్రాముఖ్యత, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ,స్త్రీ సాధికారత అంశాలపై ప్రదర్శించిన నాటికలు ఆకట్టుకున్నాయి. రమ్య, లీన,మోక్ష విద్యార్థుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తిరుమల రాజు,మాలతి శిక్షణలో విద్యార్థులు పలు ప్రదర్శనలు చేశారు.కార్యక్రమంలో సుబ్రమణ్యం రెడ్డి, వెంకటరమణయ్య,ఢిల్లి బాబు,చిన్నయ్య శెట్టి,రంజిత్ కుమార్,సరస్వతి, హరిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసులు ఉపసంహరించడంపై ఉద్యోగులు హర్షం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సిపిఎస్ రద్దుపై వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులపై పెట్టిన కేసులు ఉపసంహరణపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగులపై నమోదైన కేసులు ఎత్తివేస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చీర్ల కిరణ్, తిరుపతి జిల్లా అధ్యక్షులు వంకీపురం పవన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుంటూరు రేఖ, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మణికంఠ, సునీల్ కుమార్ యాదవ్‌లు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన జీపీఎస్ చట్టాన్ని అసెంబ్లీ సమావేశంలో రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు పై త్వరలో విధాన పరమైన నిర్ణయం తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు.

# దొంగ ఓట్ల కేసు దర్యాప్తును వేగవంతం చేయండి

### పవన్‌కు ఎమ్మెల్యే ఆరణి వినతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో దొంగ ఓట్ల కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆయన తనయుడు ఆరణి మదన్ లు బుధవారం కలిశారు. నియోజకవర్గ సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అయితే దొంగ ఓట్ల కేసు దర్యాప్తు సాధారణ ఎన్నికల ముందు నుంచి ఎవరూ పట్టించుకోవడం లేదని పవన్ కళ్యాణ్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లగా తాను డిజిపి, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారితో మాట్లాడుతానని హామీ ఇచ్చినట్లు ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మరోవైపు టిడిఆర్ బాండ్ల స్కాంపై విజిలెన్స్ విచారణ జరిపించాలని ఎమ్మెల్యే కోరారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల కారణంగా భూమి కోల్పోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందేలా చూడాలని పవన్ కళ్యాణ్ ను కోరినట్లు ఆయన చెప్పారు.

## ఘనంగా సాంస్కృతిక దినోత్సవం



పెద్దపంజాణి, మేజర్ న్యూస్ : రాష్ట్ర విద్యాశాఖ ఇచ్చిన పిలుపు మేరకు శిక్ష సప్తాహ్ లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో పెద్దపంజాణి మండలం నాగిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఘనంగా సాంస్కృతిక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వ మని , ప్రతి రాష్ట్రంలో స్థానిక భాష, స్థానిక సంప్రదాయాలు, స్థానిక కట్టుబాట్లు సంస్కృతి, ఘనంగా మేళవించి ఉంటాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్నసంస్కృతి సంప్రదాయాలు, భాష ,కట్టుబాట్లు గురించి వివరించారు. జాతీయ విద్యా విధానాన్ని దేశవ్యాప్తంగా ఆచరించడం మొదలై ఇప్పటికి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని విద్యలో ,కళా విద్యని , సాంస్కృతిక విద్యని అంతర్భాగం చేయాలని జాతీయ విద్యా విధానం 2020 చెబుతోందన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా నాగిరెడ్డిపల్లి పాఠశాలలోని విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణలో సాంస్కృతిక దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని భిన్నత్వంలో ఏకత్వ లక్షణాలు ప్రదర్శించిన విద్యార్థినీ విద్యార్థులను ఎంఈఓ అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి మాట్లాడుతూ భావిభారత పౌరులుగా విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా భారతదేశాన్ని ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ గుర్తించగలగాలి అని చెప్పారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు భారతదేశంలోని అన్ని రాష్ట్రాల సంస్కృతిని వారి భాషని, వేషధారణను, ఆహార అలవాట్లను, వృత్తి విద్యలను, సంగీత సాహిత్యాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలు విద్యార్థులచే చేయించారు . కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి,వాణి,శ్రీ,ఆంజప్ప, రాజేష్ బాబు, గంగాధర్, మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార తోటలపై అవగాహన



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం పెద్ద హరిజనవాడలో షెడ్యూల్ కులాలు ఉపప్రణాళి భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహార తోటలు ప్రదర్శన క్షేత్రాలు కృషి విజ్ఞాన కేంద్రం తిరుపతి వారి ఆధ్వర్యంలో ఎంపిక చేయబడిన 10 అంగన్వాడీ కేంద్రాలలో కూరగాయలు ఆకుకూరలు విత్తనాలు పెంచేందుకు అవగాహన కార్యక్రమాన్ని కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని దేశంలోనే అన్ని కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా పౌష్టికాహారం తోటలపై అవగాహన కల్పించాలని నిర్ణయించుకున్నామ న్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహారం తోటలు ఏర్పాటు చేసి అక్కడికి వచ్చే మహిళలకు రసాయనాలు మరియు పురుగు మందులు లేని ఆకుకూరలు మరియు కూరగాయలు పండించడమే కాకుండా మంచి పోషక విలువలు కలిగిన కూరగాయలు అందుబాటులోకి తేవడమే దీనికి ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నపిల్లలకు కూడా మంచి ఆహారం అందించడానికి వీలవుతుంది అని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పనిచేసే వర్కర్లకు తమ గ్రామాల్లో మహిళలు కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త లతా మాట్లాడుతూ పౌష్టికాహార పెంచుకునే విధానం వివిధ కూరగాయలు మరియు ఆకుకూర పంటలలో ఉండే పోషక విలువలు సేంద్రియ పద్ధతులలో పెంచే విధానం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## డిపాజిట్ మొబలైజేషన్‌పై సమావేశం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం డిపాజిట్ల మొబలైజేషన్పై ఖాతాదారులు, ప్రజలతో కుప్పం బాదూరు సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఆవరణలో బ్యాంక్ మేనేజర్ బి రాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు సీనియర్ సిటిజన్స్ కు 8.60 శాతం, మామూలు వారికి 8.25% వడ్డీ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలోనే గురువారం ఒక్కరోజే ప్రజల నుంచి రూ.23.61 లక్షలను డిపాజిట్లుగా వచ్చిందన్నారు. రీజనల్ ఆఫీస్ నుంచి హాజరైన మేనేజర్ కె లక్ష్మీపతి మాట్లాడుతూ అప్పటి ఉమ్మడి చిత్తూరు కృష్ణ జిల్లాలోనూ 245 శాఖలలో కుప్పం బాదూరు శాఖ 1982లో 19వ శాఖగా ప్రారంభించినట్లు తెలిపారు. కుప్పం బాదురు శాఖలో ఇప్పటివరకు అన్ని రకాల రుణాలు రూ.61 కోట్లు ఇవ్వడం జరిగిందని చెప్పారు. బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రజలు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పావని క్యాషియర్ సుజనారాణి సిబ్బంది ఖాతాదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నేపాల్, భూటాన్‌కి సైకిల్ యాత్ర

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని ఎంవిఆర్ డిగ్రీ కళాశాల, సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల పూర్వవిద్యార్థి ఎస్.బషీర్ గురువారం సే నో టూ డ్రగ్ అనే నినాదంతో కళాశాల ప్రాంగణం నుండి నేపాల్, భూటాన్ వరకు చేస్తున్న సైకిల్ యాత్రను కళాశాల యాజమాన్యం జెండా ఊపి ప్రారంభించారు. బషీర్ ఇది వరకేసేవ్ ఎన్విరాన్మెంట్ అనే నినాదంతో పలమనేరు నుంచి జమ్మూ కాశ్మీర్‌లోని లడక్ వరకు సైకిల్ యాత్ర దిగ్విజయంగాపూర్తి చేశారన్నారు. గురువారం ప్రారంభించిన సైకిల్ యాత్రలో కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్, అధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు పాల్గొని యాత్రను దిగ్విజయంగా పూర్తి చేయాలనిఆకాంక్షించారు.



## జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి : రిజిస్ట్రార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (డీడీఈ) భవనంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు సత్వ ఇన్ఫోటెక్, ప్రముఖ ఐటీ సంస్థలు నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని రిజిస్టర్ భూపతి నాయుడు పిలుపునిచ్చారు. మెగా జాబ్‌మేళాలో కస్టమర్ సర్వీస్ అడ్వైజర్, డిజిటల్ చాట్ అసోసియేట్ (నాన్-వోయిస్, వంటి ఉద్యోగాలకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. సత్వ ఇన్ఫోటెక్ సీఈఓ గిరీశ్ కుమార్ మాట్లాడుతూ పట్టభద్రులు ఈ ఉద్యోగావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ అప్పారావు, రిజిస్ట్రార్ డాక్టర్ భూపతి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ భూపతి నాయుడు మాట్లాడుతూ "సత్వ ఇన్ఫోటెక్ ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ, ఇది విద్యార్థులకు నాణ్యమైన ఇంటర్న్‌షిప్‌లు, పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలను అందిస్తోంది. ఈ నేపథ్యంలో ఎస్వీయూలో భవిష్యత్తులో అన్ని విభాగాలలో అనేక రకాల ఉద్యోగ నియమక డ్రైవ్‌లను నిర్వహించనుంది" అని చెప్పారు.

## ప్రతి రైతును ప్రకృతి వ్యవసాయ సాగు వైపు ప్రోత్సహించాలి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రతి రైతును ప్రకృతి వ్యవసాయ సాగు వైపు ప్రోత్సహించాలని ప్రకృతి వ్యవసాయ శాఖ అడిషనల్ డీపీఎం పట్టాభిరెడ్డి అన్నారు గురువారం రాయల చెరువుకట్ట వద్ద గల రాయల వారి మండపంలో సిబ్బందితో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక కేడర్ తమ పొలాలలో ప్రకృతి వ్యవసాయ పద్ధతు లతో పంటలను సాగు చేస్తూ రైతులకు ప్రకృతి వ్యవసాయ చేయు విధానం పై అవగాహన కల్పిస్తూ రైతులను ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడంతో మన ఆరోగ్యంతో పాటు భూమి ఆరోగ్యం కూడా ఉంటుందని రైతులకు తెలియజేయాలని గుర్తు చేశారు. ఏటీఎం ఏ గ్రేడ్ మోడల్స్ సాగు ద్వారా అధిక దిగుబడులను పొందొచ్చని సూచించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంటీ రంగయ్య మార్కెటింగ్ రాగమ్మ, సుజాత మేఘన సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోట సూచనలతో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో వీరమహిళలు గాయత్రి, శారద నిర్మల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ రోజు రెండవ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసి 250 మందికి అన్న దానం నిర్వహించారు. ఈ రోజు అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా పాల్గొన్నారు. కార్యక్రమంలో వీరమహిళలు గాయత్రి, శారద, నిర్మల, లక్ష్మి, రాజ్య లక్ష్మి, నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## జనసేన అధికార ప్రతినిధిని కలసిన నాయకులు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధికార ప్రతినిధి అజయ్ కుమార్‌ను కలిసారు. గూడూరు పట్టణానికి చెందిన జనసేన నాయకులు గూడూరు నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంపై వివరించారు. క్షేత్ర స్థాయిలో పలు ప్రజా సమస్యల గురించి వాటి పరిష్కార విషయంలో పార్టీ అండగా ఉంటుందని, సభ్యత్వ నమోదులో గూడూరు ముందు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు పెద్దిశెట్టి ఇంద్రవర్ధన్, పేట్టేటి చంద్రనీల్, పెద్దిశెట్టి వెంకట్ కిరణ్, అలిమేలు రాజశేఖర్, చెన్నపట్నం కోటి, అవినాశ్, విష్ణు కలిశారు.



## హాథీరాం బావాజీ ఆలయ కమిటీ ఎంపిక

### ఆలయ కమిటీ చైర్మన్‌గా శివ నాయక్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** స్వామి హథిరాం బావాజీ ఆలయ నూతన కమిటీ ఎంపిక చేశారు. బుధవారం విద్యుత్ నగర్ ఆలయ కార్యాలయంలో సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా శివ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా ఉండాల నాయక్, అధ్యక్షులుగా ఎం.చలపతి నాయక్, ప్రధాన కార్యదర్శిగా కుస్మ నాయక్, ట్రెజరర్‌గా హరిబాబు నాయక్ తో పాటు 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఆలయ నూతన చైర్మన్ శివనాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవమైన స్వామి హథీరాం బావాజీ ఆలయ నిర్మాణానికి బంజారాల ప్రతినిధులు రూ.15లక్షలతో ప్రాంగణాన్ని నిర్మించామని తెలిపారు. ఆలయ పూర్తి నిర్మాణానికి మరో రెండు కోట్ల రూపాయలు అవసరం ఉందని కమిటీ తీర్మానించింది. దేశంలో బంజారాలు అందరూ ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. దేశంలో 14 కోట్ల బంజారాలు ఉన్నారని, వారు తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం స్వామి హాథిరాంబాబాజీ ఆలయాన్ని సందర్శించాలని బంజారాలకు కోరారు. ఆలయ నిర్మాణంలో బంజారాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి శనివారం ఆలయంలో భోగ బండార్ నిర్వహించి ధూప దీప నైవేద్యాలు రూపంలో సమర్పిస్తారని తెలిపారు. కావున బంజారాలందరూ హాథిరాంబావాజీ ఆలయాన్ని సందర్శించి వారి దీవెనలు పొందాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆలయ నూతన కమిటీ చైర్మన్ శివా నాయక్‌ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుకింగ్ శివానాయక్, ప్రసాద్ నాయక్, కిషోర్ నాయక్, ప్రభాకర్ నాయక్, ప్రకాష్ నాయక్, ముఖ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రంగుంట స్మశాన సర్వేకు సహకరించినందుకు కృతజ్ఞతలు

### గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి నందయ్య

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ఈ నెల 23వ తారీఖున తడుకు లెక్క దాకా ఉన్నటువంటి రంగుంటయానాదికాలానికి సంబంధించిన స్మశానానికి తహసీల్దార్, వీఆర్వో స్పందించి యానాదులకు న్యాయం చేయడానికి సర్వే చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు దళిత గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి నందయ్య తెలిపారు. ఈనెల 23న ఇచ్చిన స్పందించి 25 తారీకు స్పందించడానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నందయ్య తెలిపారు. నందయ్య మాట్లాడుతూ తణుకు లెక్క దాఖలలో సర్వే నంబర్ 272/2లో స్మశానం ఏర్పాటు చేసుకోవాలని కోరుతూ రంగుంట యానాదులు అక్కడే స్మశానానికి ఏర్పాటు చేసి, హద్దు రాళ్ళను ఏర్పాటు చేయాలని కోరగా అందరూ సహకరించిన తహసీల్దార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుశీల, గిరి, బాలయ్య, కన్నెమ్మ, నాగరాజు, లక్ష్మమ్మ, నాగమ్మ పాల్గొన్నారు.

## కేవీ నాయుడుకి సత్కారం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని రావులపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు,సూళ్లూరుపేట నియోజకవర్గ రైతువిభాగ ఉపాధ్యక్షులు కేవి నాయుడుని సోలిస్ ట్రాక్టర్ షోరూం కంపెనీ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. నాయుడుపేటలో కెకె.కళ్యాణ్ సదన్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి లక్కీ డ్రా తగలడంతో కంపెనీ యాజమాన్యం వారు కేవి. నాయుడును శాలువాతో సత్కారం చేసి బహుమతులు ఇచ్చి అభినందనలు తెలిపారు.



## విద్యార్థులకు పండ్లమొక్కలను పంచండి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరుమండలందొడ్డిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర జె.టి.డి, బెంగుళూరు యక్ష వారి సౌజన్యంతో 50 పండ్ల మొక్కలను పంచడం జరిగింది. 25 లక్నో రకం జామ, 10 సపోటా, 10 నిమ్మ, ఐదు అల్లనేరేడు మొక్కలను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగినది. దేవేంద్ర మాట్లాడుతూ ఈ మొక్కలను సక్రమంగా పెంచినట్లయితే ప్రతి సంవత్సరం వారికి మరికొన్ని పండ్ల మొక్కలను ఇస్తామని చెప్పారు. పర్యావరణ ప్రేమికులు గ్రామాలలో చదివే విద్యార్థులకు పండ్ల మొక్కలను ఇచ్చి పర్యావరణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు నేతాజీ మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలపై మమకారం పెంచుకొని వాటిని పెంచి పర్యావరణానికి మేలు చేయాలని కోరారు. చివరగా అందరూ ""నా చెట్టూ నా గాలి ""అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జె టి డి వాలంటీర్ నవీన్ జీవశాస్త్ర ఉపాధ్యాయులు సంపత్, భూదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాలసదన్ విద్యార్థులకు గొడుగులు బహూకరణ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు రెండవ పట్టణంలోని. నర్సింగరావుపేట బాలసదంలో గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మేజర్ డొనర్ పాస్ట్ ప్రెసిడెంట్ రోటేరియన్ యస్.వి.అశోక చక్రవర్తి మనుమరాలు ఎ.రిడ్డీ పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని గోదుగులు బహుకరించారు. అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ప్రసంగిస్తూ, తనకు తానే ముందుకువచ్చి మనుమరాలు పుట్టిన రోజు బాలసదన్‌లో చేయాలని అనుకోవడం వారిగొప్పతనమని వారికి రోటరీ క్లబ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాస్ట్ ప్రెసిడెంట్ రోటేరియన్ పి.వి.కృష్ణయ్య ప్రసంగిస్తూ ఈ బాలసదన్‌లో రోటరీ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఉన్నామని, ఇంకా అవసరమైతే ముందు ఉంటామని తెలియచేశారు. పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ రోటేరియన్ దశరథరామిరెడ్డి ప్రసంగిస్తూ, పిల్లలకు వారు నచ్చిన మెచ్చిన ఆహారము అందివ్వడం ఒక వినూత్న కార్యక్రమం అని, మనవరాలు పుట్టిన రోజు బాలసదన్‌లో చేయాలని మా అశోక్ తలవడం పిల్లలకు గొడుగులు బహుకరించడం గొప్పగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రోటేరియన్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి రోటేరియన్ గోపాల్ నాయుడు, దాత పాస్ట్ ప్రెసి డెంట్ రోటేరియన్ అశోక చక్రవర్తి,పిడీజీ కె.మునిగిరీష్, పాస్ట్‌అసిస్టెంట్ గవర్నర్ రోటేరియన్ దశరథరామిరెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్స్ పి.వి.కృష్ణయ్య, బాలకృష్ణం రాజు, కిరణ్ చక్రవర్తి, రోటేరియన్స్ రవీంద్ర రెడ్డి, సురేష్ రెడ్డి, రవికుమార్, రాంప్రసాద్, జగదీష్ నాయుడు, బలరాం రెడ్డి, బాలసదన్ మేనేజర్ అరుణ, సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు..



## విద్యా సామాగ్రి పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:**

గూడూరు రెండవ పట్టణ పరిధిలోని గుంటపూడి కిష్టయ్య 2వ వర్ధంతి సందర్భంగా జ్ఞాపకర్థం కుమారుడు రామకృష్ణ గూడూరు నరసింగరావు పేట లో ఉన్న బాలసదనం హాస్టల్‌లో చదువుతున్న విద్యా ర్థులకు విద్యాసామాగ్రిని పేద విద్యార్థుల కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మిత్రులు సుభాన్, రాఘవ రెడ్డి, దేగపూడి కిషోర్ రెడ్డీ, అంకయ్య, ముప్పాళ్ల పునీత్ రాజు హాస్టల్ వార్డన్ తదితరులు పాల్గొన్నారు.



# స్మగ్లర్ల నిరోధానికి కఠిన చర్యలు : ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శేషాచలం అడవుల్లోకి ప్రవేశిస్తున్న ఎర్రచందనం స్మగ్లర్లను నిరోధించడానికి కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ ఇన్చార్జి, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం కపిలతీర్థం సమీపంలోని టాస్క్‌ఫోర్సు కార్యాలయాన్ని సందర్శించారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అధికారులతో సమావేశమైన ఎస్పీ టాస్క్ ఫోర్సు పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆపరేషనల్ టీమ్‌లతో అభిప్రాయ సేకరణ చేసి, ఆపరేషన్ విధానాలను తెలుసుకున్నారు. సమాచారం పొందే విధానం నుంచి స్మగ్లర్లను పట్టుకోవడానికి తీసుకుంటున్న చర్యలను ఆపరేషనల్ టీమ్స్ వివరించారు. స్మగ్లర్లను నిరోధించడానికి మరిన్ని వ్యూహాలను చేపట్టాల్సి ఉందని సూచించారు. ఇప్పటి వరకు టీమ్స్ చేపడుతున్న చర్యలను అభినందిస్తూ, మరింత ముందుకు వెళ్లడానికి తీసుకోవాల్సిన విధానాల గురించి సూచనలు చేశారు. ప్రతి అధికారి చేపడుతున్న విధులను తెలుసుకుని, వారికి సూచనలు అందజేశారు. ముఖ్యంగా అడవుల్లోకి వెళ్ళినపుడు ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సాంకేతికంగా చేపడుతున్న సమాచార వ్యవస్థ గురించి తెలుసుకుని సూచనలు చేశారు. ఆయనకు కడప, రైల్వే కోడూరు, సానిపాయ సబ్‌కంట్రోల్‌ల నుంచి జరుగుతున్న ఆపరేషన్ విధానాలను టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ వివరించారు. బేస్ క్యాంపులు, ఎంట్రీ ఎగ్జిట్ పాయంట్ల గురించి తెలియజేశారు. తర్వాత టాస్క్ ఫోర్సు ఆవరణలోని కంట్రోల్ రూమ్, పోలీసు స్టేషన్, అక్కౌంట్స్ ఆఫీసు, రవాణా కార్యాలయ ప్రాంతాలను సందర్శించారు. అవసరమైతే తిరుపతి జిల్లా పోలీసు విభాగం సహకారం కూడా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చెంచుబాబు, ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి, ఎసీఎఫ్ శ్రీనివాస్, సీఐలు శ్రీనివాసులు, సురేష్‌కుమార్, ఎస్ఐ రఫీ, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ పీసీ.రాయలు జన్మదిన వేడుకలు

## 1000 మంది పేదలకు అన్నదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీసీ రాయులు జన్మదిన వేడుకలు గాంధీ రోడ్డులోని ఆ ట్రస్టు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డితో కలిసి సుమారు 1000 మంది పేదలకు అన్నదానం చేశారు. ఆయనమాట్లాడుతూ గత 20ఏళ్లుగా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్య క్రమాలు నిర్వహిస్తూ పేదలకు చేయూతనివ్వ డంతో పాటూ విద్యార్థులకు, మహిళలకు సేవా దృక్పథంలో సహా కర్యాక్రమాలు అందించడం జరుగుతోందన్నారు. బైరాగిపట్టెడలోని జాస్మిన్ వృద్ధాశ్రమంలో డాక్టర్ పీసీ.రాయులు వృద్ధులకు, పేదలకు, అన్నదానం చేశారు. అలాగే కేశవాయని గుంటలోని గోవిందరాజ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్ పీసీ. రాయులును ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బండి మధుసూదన రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, ఉమాపతి, షాబుద్దీన్, సుబ్రమణ్యం రెడ్డి, కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన త్యాగరాజ సంగీతోత్సవాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీత్యాగరాజ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 80వ వార్షిక త్యాగరాజ మండపంలో ఐదు రోజుల పాటు తలపెట్టిన త్యాగరాజ సంగీతోత్సవాలు గురువారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత విద్యాంసుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ కె.శివరామన్ ముఖ్య అతిథిగా త్యాగరాజ సంగీతోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాత్మిక భావాలు అందించి భక్తి పారవశాన్ని పంచే అద్భుత సంకీర్తలను వాగ్గేయకారుడు త్యాగరాజ సంకీర్తనడుఅని కొనియాడారు. త్యాగరాజస్వామి పేరుతో ప్రతి ఏటా సంగీతోత్సవాలను నిర్వహిస్తూ ఆయన సంగీత విశిష్టతను నేటి తరానికి అందిస్తూ మరింత విస్తృతానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం తొలి రోజు సంగీత కళాకారుడు నిఖిల గురు చరణ్ బృందం ప్రదర్శించిన సంగీత కచ్చేరి సభికులను అలరింపజేసింది. త్యాగరాజ కృతులను వినసొంపుగా గానం చేస్తూ శ్రోతులను ఓలలాడించారు. వీరికి మృదంగంపై డాక్టర్ కె.శివరామన్, వయోలిన్పై కొమండూరు కృష్ణ, ఘటంపై డాక్టర్ ఎస్ కార్తీక్ చక్కటి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజ ఉత్సవ కమిటీ ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ మోహన్ సుందరం, కోశాధికారి భానుమూర్తి, కార్యదర్శి కంచి రఘురామ్, ప్రభాకర్, భీమాస్ అశోక్, పలువురు కళాకారులు, కళాభిమానులు, ప్రజలు, సంగీత ప్రియులు హాజరయ్యారు.





# జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

విజిబుల్ పోలీసింగ్ ద్వారా ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు విధులు నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతూ జిల్లాలో ముమ్మరంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. శాంతి భద్రతలే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు గురువారం అదనపు ఎస్పీ కులశేఖర్ పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ పోలీసులు, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్‌లలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా అనేక అంతర్జాతీయ, ప్రసిద్ధి చెందిన దేవాలయాలు ఉన్నాయి. వీటిని సందర్శించడానికి అశేషంగా భక్తులు వస్తూ ఉంటారు. ఇదే ముసుగులో కొంతమంది నేరగాళ్లు చేసిన నేరం నుండి తప్పించుకొని తలదాచు కోవడానికి యాత్రికుల ముసుగులో వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. కాబట్టి రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అనుమానితులను వెంటనే అదుపులోకి తీసుకుని విచారించి వారి పూర్వాపరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ విజిబుల్ పోలీసింగ్ ద్వారా ఎన్ఫోర్స్మెంట్ విధులను మరింత పెంచి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చిత్తశుద్ధితో నగర పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు.

# కండలేరు నీటి సరఫరా ప్రారంభం

## పూజలు నిర్వహించి నీటిని విడుదల చేసిన కమిషనర్ నారపురెడ్డి మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి తిరుమల ప్రజలకు అవసరమైన త్రాగునీరు కోసం కండలేరు నుండి కె.పి కెనాల్ ద్వారా కండలేరు నుండి నీటి సరఫరాను ప్రారంభించారు. గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ నారపురెడ్డి మౌర్య పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కండలేరు నుండి నీటి సరఫరా గత కొంతకాలంగా జరగడం లేదని, ఇరిగేషన్ అధికారులకు మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ అనుమతితో 85 లక్షలను ఇటివలే కేటాయించడం జరిగిందని, వారు పూడికతీత పనులు చేపట్టి నీటి సరఫరా సజావుగా సాగేందుకు కెపి కెనాల్ నుండి నీటి సరఫరాను సిద్ధం చేయడంతో నీటి సరఫరాను ప్రారంభించామని తెలిపారు. మంచి నీటిని వృదా చేయవద్దని ప్రజలకి విజ్ఞప్తి చేశారు. కెనాల్ ప్రవహించే ప్రదేశాల నుండి రైతులు అక్రమంగా నీటి సరఫరాను మళ్లించ వద్దని కమిషనర్ నారపురెడ్డి మౌర్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈ మహేష్ పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232



## జిల్లా మైనారిటీ అధికారి చెన్నారెడ్డి పై

# చర్యలు తీసుకోవాలి

### టీఎన్ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** జిల్లా మైనారిటీ అధికారి చెన్నారెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం చిత్తూరు డిఎస్పి రాజగోపాల్ రెడ్డి ని టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ప్రభు తేజ, టి ఎన్ ఎస్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోకుల్, జిల్లా కార్యదర్శి జీవన్ కుమార్, నియోజకవర్గ కార్యదర్శి గిరీష్ ఫిర్యాదు ఇచ్చారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ స్థానిక పెనుమూరు క్రాస్ లో ఉన్న మైనార్టీ బాలికల పాఠశాల, వసతి గృహ ఆవరణలో బుధవారం వైకాపా చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్, ఎర్రచందన అక్రమ రవాణా కేసులు నిందితుడిగా ఉన్న విజయానంద రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల వేళల సమయంలో చట్ట విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఒక రెడ్ శాండిల్ స్మగ్లర్ జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడానికి అనుమతి ఇచ్చిన జిల్లా మైనారిటీ అధికారి చిన్నారెడ్డి పై, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. వైఎస్ఆర్సిపి పార్టీ కి చెందిన స్మగ్లర్ పుట్టినరోజు సందర్భంగా స్మగ్లర్లు రౌడీ షీటర్లు పాఠశాలలో అక్రమంగా చేరుకొని స్కూల్లో ప్రిన్సిపాల్ ను బెదిరించి అక్కడున్న ఉపాధ్యాయులను స్టాఫ్ లను భయభ్రాంతులకు గురిచేసి కచ్చితంగా పుట్టినరోజు వేడుకలు ఇక్కడే జరగాలని బెదిరించడం జరిగింది. పాఠశాలలో సర్వ శిక్ష అభియాన్ కార్యక్రమంగా జరుగుతుండగా కార్యక్రమాన్ని నిలిపివేసి అక్కడ ఉన్న బ్యానర్ ను తీసి వైయస్సార్ పార్టీ బ్యానర్ను పాఠశాలలో పెట్టి పిల్లల్ని పిలుచుకొని కేక్ కట్ చేశారు. అక్కడ ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులని బెదిరించి కేక్ కటింగ్ రావాలని చెప్పి వారిని సైతం ఈ కార్యక్రమంలో పాల్గొనే లాగా చేశారు. విద్యార్థులు చెత్త రాజకీయ నాయకులకు జిందాబాద్లు కొట్టించారు. ఈ జన్మదినం వేడుకల్లో భాగంగా సమావేశం ఏర్పాటు చేసి బాలికలను కింద కూర్చోబెట్టి వైసీపీ నాయకులను ఉద్దేశించి ప్రసంగాలు చేస్తూ ఒక రాజకీయ సభను నడిపించారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన రౌడీ షీటర్లు ఆను , అఫ్జల్ ఖాన్, ముజీబ్ , సమీ , మస్తాన్ , ఇమ్రాన్ , తదితర వైసీపీ నాయకుల పై కఠిన చర్యలు తీసుకొని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి గకి తాలుక ఎస్సై ఉమామహేశ్వర్ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగిందన్నారు.

## ప్రత్యేక బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### - రాయల్ పీపుల్స్ ఫ్రంట్ అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రాయల్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో వెనుకబాటుతనానికి గురవుతున్న బలిజలు సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాయల్ ఫీపుల్స్ ఫ్రంట్ వ్యవస్థానక అధ్యక్షుడు రెడ్డిశేఖర్ రాయల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బలిజల డిమాండ్ల కరపత్రాలను ప్రదర్శించి ప్రసంగించారు. రాయలసీమలో ప్రధానంగా బలిజ సామాజిక వర్గం అత్యంత వెనుకబాటుతనంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బలిజ, కాపు, తెలగ, ఒంటరిలను అభ్యున్నతిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుతో పాటుర 5 వేల కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాయలసీమ బలిజ నేతలకు మంత్రి వర్గంలో అవకాశం కల్పించడంతో పాటు బలిజలకు ఎమ్మెల్సీ సీట్లు కేటాయించి వారి రాజకీయ ఎదుగుదలకు తోడ్పడాలన్నారు. స్థానిక సంస్థల్లో బలిజలకు ప్రాధాన్యత కల్పించడంతో పాటు కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి బలిజలకు కల్పించాలన్నారు. తమ డిమాండ్ల సాధనే లక్ష్యంగా రాయల్ ఫీపుల్స్ ఫ్రంట్ భవిషత్తు కార్యచరణతో ముందడుగు వేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రాయల్ ఫీపుల్స్ ఫ్రంట్ ప్రతినిధులు వెంకటరమణ, గుండాల వేణురాయల్, సాయిప్రకాశ్ దేశాయ్, పి.హరినాథ్, జనార్ధన్, సురేంద్రనాథ్, శ్రీకాంత్, విజయ్, రత్నశేఖర్, హేమంత్ రాయల్ పాల్గొన్నారు.



## 11 నుంచి సంస్కృత వర్సిటీలో

# ఓరింటేషన్‌పై వర్క్ షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**

జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో ఆగస్టు 11 నుంచి మూడు రోజులపాటు ఓరియంటేషన్ ప్రోగ్రాం పై వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి తెలిపారు. సెంటర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్ కంప్యూటింగ్ బెంగళూరు, జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం మధ్య గురువారం సహకార సమావేశం కౌన్సిల్ మీటింగ్ హాల్ నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు పాల్గొని ఈ క్రింది అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పురాతన భారతీయ జ్ఞానాన్ని గ్లోబల్‌గా వ్యాప్తి చేయాలని, సూపర్ కంప్యూటింగ్ సామర్థ్యాలతో సంప్రదాయ జ్ఞానాన్ని కలపాలన్నారు. జ్ఞానాన్ని పంచుకోవడానికి ప్రామాణిక వేదికల ప్రాముఖ్యతను హైలైట్ చేయడం, శతావధాని గణేశ జీతో సహకారం చర్చించారు. సనాతన డొమైన్‌తో ఆధునిక సాంకేతికత, పురాతన డొమైన్‌లను ఆధునిక సాంకేతికతతో సమన్వయం చేయడం కోసం ఫార్మల్ సహకారం కావాలన్నారు. ఎస్వీఐఎమ్ఎస్ డైరెక్టర్ అల్లాడి మోహన్, వేదిక్ యూనివర్సిటీ ప్రొఫెసర్, విసి సదాశివమూర్తి పురాతన జ్ఞాన డొమైన్‌లలో ఆసక్తి వ్యక్తం చేశారు. సిద్ధాంత జ్యోతిష పరిధిలో హ్యూరిస్టిక్స్‌ను అన్వేషించడం. భాషా సూత్రాలు, కంటెంట్ డెవలప్‌మెంట్, పురాతన గ్రంథాల నుండి జ్ఞానాన్ని స్వీకరించడం, సమస్యల పరిష్కారానికి కొత్త సాధనాలు, తత్వశాస్త్ర అమలు (న్యాయ, సాంఖ్య, వైశేషిక తదితర అంశాలపై చర్చించుకున్నట్లు తెలిపారు. గణితశాస్త్రం, ఆయుర్వేదం, ఫోనెటిక్స్, వాతావరణ శాస్త్రం, వేద జ్యోతిషం, బ్రహ్మాండ శాస్త్రం, రత్న శాస్త్రం, భౌతిక శాస్త్రం, శబ్ద శాస్త్రం, జీవ శాస్త్రం (వృక్ష ఆయుర్వేదం), సివిల్ ఇంజనీరింగ్ తదితర విభాగాల



సూత్రాలను సమన్వయం చేసుకుంటూ ఈ సహకార ప్రయత్నం పురాతన జ్ఞానాన్ని ఆధునిక సాంకేతికతతో కలిపి, జ్ఞాన మార్పిడి ఎడ్యుకేషనల్ ల్యాండ్‌స్కేప్‌ను మెరుగుపరచడమే లక్ష్యం, ఇది నాప్ 2020 తో సరిపోలుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ఆర్.జె.రామశ్రీ – రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.గణపతి భట్ – నోడల్ అధికారి (అద్వైత వేదాంత ప్రొఫెసర్) ప్రొఫెసర్ ఆర్.వి.ఎస్.ఎస్. అవధానులు – డిప్యూటీ డైరెక్టర్, నిమ్స్, హైదరాబాద్ ప్రొఫెసర్ శివరాం ఆర్. భట్ – సభ్యుడు కన్వీనర్ (సంశోధన, ప్రచురణల ప్రొఫెసర్) ప్రొఫెసర్ రమేష్ బాబు – గణితశాస్త్ర ప్రొఫెసర్, పిఆర్ఓ మిస్టర్ వై.వి.కృష్ణ రావు – డిప్యూటీ రిజిస్ట్రార్, ఎఫ్.ఓ. ఇన్–చార్జి సి–డాక్, బెంగళూరు నుంచి వచ్చిన బృందం సభ్యులు డాక్టర్ ఎస్.డి. సుదర్శన్ – ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్. భట్ – కన్సల్టెంట్ స్ట్రాటజీ, మేనేజ్‌మెంట్ డాక్టర్ చ.జనకి – సైంటిస్ట్ – ఎఫ్ మిస్టర్ అన్నారావు కులకర్ణి – సైంటిస్ట్ – ఎఫ్ డాక్టర్ సరీతా రాఘవరాజు – సైంటిస్ట్ – ఎఫ్ డాక్టర్ వత్సల హెచ్ – సైంటిస్ట్ – ఈ ప్రొఫెసర్ కృష్ణ ప్రాపుర్ణ – ప్రొఫెసర్, ఐఐటీ తిరుపతి పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి : పిడిఎస్ఓ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యాసంస్థ జిల్లా కార్యదర్శి ఆర్.ఆష డిమాండ్ చేశారు. పిడిఎస్ఓ రాష్ట్ర పిలుపు మేరకు బుధవారం జూనియర్ కళాశాల సమస్యల పరిష్కరించాలని ఎంఆర్ పల్లి సర్కిల్ వద్ద పిడిఎస్ఓ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి ఆర్ ఉష మాట్లాడుతూ ప్రధానంగా రాష్ట్రంలో ఇంటర్ కళాశాలలు మౌలిక సదుపాయాలు లేక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. పాఠ్యపుస్తకాల పంపిణీ లేదని, మధ్యాహ్న భోజన పథకం రద్దు చేశారని మండిపడ్డారు. ఎన్నో ఏళ్లగా రెగ్యులర్ అధ్యాపకుల నియామకం లేక ఔట్సోర్సింగ్, గెస్ట్, కాంట్రాక్టు లెక్చరర్ల తోటి కాలేజీలు నడుస్తున్నాయిన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు ఫీజులు అడ్డగోలుగా దోచుకుంటున్నా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్ పోస్టులన్నిటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందించాలన్నారు. ఎటువంటి మినహాయింపులు నిబంధనలు లేకుండా విద్యార్థులందరికీ ఫీజు రిఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు వర్తింప చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల ఫీజుల దోపిడీని అరికట్టి విద్యార్థులకు అండగా నిలవాలన్నారు. పెరుగుతున్న విద్యార్థులకు అనుగుణంగా జూనియర్ కళాశాల నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు స్రవంతి, విష్ణు జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.





## విధ్వంశాలను గూర్చి జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉంది

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** విధ్వంశాలు, రాజకీయ హత్యలు, అత్యాచారాలు, ఆత్మహత్యలు గూర్చి ప్రతిపక్ష వైకాపా పార్టీ అధినాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ మాట్లాడుతూ వైకాపా పార్టీ గత ఐదు సంవత్సరాల కాలంలో సృష్టించిన మారణ హెూమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మరచిపోరన్నారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దేశ రాజధాని ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద గత తన ప్రభుత్వంలో హత్యలు, అరాచకాలు, భూ దందాలు చేసిన నాయకులతో కలసి ధర్నా నిర్వహిస్తూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 45 రోజుల కాలంలోనే 35 హత్యలు , 300 మంది ఆత్మహత్యలు , 560 ప్రైవేటు ఆస్తులు, 490 ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిందని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం శాంతియుత పాలనకు మారుపేరుగా పరిపాలన కొనసాగిస్తుంటే హత్యలు అరాచకాలు చేసిందంటూ అసత్య ప్రచారణ చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి వాటిని ఆధారాలతో ప్రభుత్వం ముందు ఉంచాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకుని పోవడాన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి మరింత ప్రోత్సాహం కల్పించడం కోసం కేంద్ర బడ్జెట్లో అధిక మొత్తం కేటాయించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి విష ప్రచారానికి పూనుకున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు అంత గమనిస్తున్నారని తప్పుడు ప్రచారాలను నమ్మే పరిస్థితుల్లో లేరని అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైకాపా ప్రభుత్వం చేసిన దురాగతాలపై శ్వేత పత్రాలను విడుదల చేస్తుంటే సమాధానం చెప్పలేక ప్రజల దృష్టిని మరలించాలనే దృక్పథంతో అసత్య ప్రచారానికి పాల్పడుతున్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ నాయకులు మేషక్, మైనారిటీ విభాగం నాయకులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం గణనాధుని హుండీ లెక్కింపు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామివారి ఆస్థాన మండపంలో గురువారం ఉదయం లెక్కించగా 1,24,41,336, రూపాయలు ఆదాయం వచ్చినట్లుఆలయ ఈవో ఎ. వెంకటేశు తెలిపారు. అందులో బంగారు 24 గ్రాములు, వెండి 440 గ్రాములు, గో సంరక్షణ హుండీ ద్వారా 9448 రూపాయలు, నిత్య అన్నదాన పథకం ద్వారా 30,629 వేల రూపాయలు, యుఎస్ఏ 1256డాలర్లు, , యుఎఇ 20,ధీరామ్స్, మలేషియా 6 రింగ్ట్స్, సింగపూర్ 4 డాలర్లు, కెనడా 25 దాలర్స్, ఈ యూరో 15, ఇంగ్లాండ్ పౌండ్స్, అస్ట్రలియ 20 వంటి ఆదాయం 17 రోజులకు వచ్చినట్లు వారు వివరించారు. ఈహుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎఈఓలు రవీంద్ర బాబు,విద్యాసాగర్ రెడ్డి, ధనంజయ,సూపర్ డెంట్లు,కోదండపాణి, శ్రీధర్ బాబు, బాలరంగస్వామి, శ్రీధర్ ఆలయ సిబ్బంది తోపాటు హుండీ ఇన్ స్పెక్టర్ సుబ్రమణ్యం, నాయుడు, మల్లికార్జున, కాణిపాకం యూనియన్ బ్యాంక్‌శాఖ అధికార్లు పాల్గొన్నారని ఆలయ ఈఓ ఎ.వెంకటేశు పేర్కొన్నారు.

## అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు స్థలం సిద్ధం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు పట్టణంలో పేదవాడి ఆకలి తీరడానికి, బడుగు బలహీన



వర్గాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ పుత్తూరులో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాలి భాను ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు కార్వేటి నగరం రోడ్డు నందు రిజిస్టర్ ఆఫీస్ ముందు భాగంలో, గత 20 సంవత్సరాల ముందు సైరన్ మోగే ప్రాంతంలో ఖాళీ ఉన్నందున, అన్నా క్యాంటీన్‌కి సరైన స్థలమని ఎంపిక చేశారు. పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదప్రజలకుమధ్యాహ్నం భోజనం ఐదు రూపాయలకే రుచికరమైన భోజనంఅందించాలని, ఈ స్థలాన్ని గుర్తించారని తెలిపారు. జెసిబి సహాయంతో శరవేగంతో చదును చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, టిడిపి సీనియర్ నాయకులు బాబు నాయుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆనంది హరి, బిసిఆర్ మురళి, లక్ష్మీపతి మున్సిపల్ శాఖ ఏఈలు. పాల్గొన్నారు.

## మహిళలతోనే ఆర్థిక ప్రగతి సాధ్యం

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** మహిళలతోనే ఆర్థిక ప్రగతి సాధ్యమని యూనియన్ బ్యాంక్ మేనేజర్ హరిత అన్నారు. ఆమె గురువారం స్థానిక రాస్ ప్రాంతీయ కార్యాలయంలో 20 మంది మహిళా పొదుపు సంఘాల మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.రాస్ జన శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో 20 మంది మహిళలకు కుట్టు మిషన్ ద్వారా దుస్తులు తయారీపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.సుమారు 1.7 లక్షల రూపాయలు విలువగల కుట్టు మిషన్ లు మహిళ సంఘ సభ్యులుకు అందించడం అభినందనీయమన్నారు. రాస్ సంస్థ మహిళలు ఆర్థిక స్వాలంభన కోసం టైలరింగ్, బ్యూటిఫికెషన్,ఆర్యా వర్క్‌లో శిక్షణ ఇవ్వడంతోపాటు రుణాలు ఇప్పించడం ద్వారా రాస్ సంస్థ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం, నాగరాజుల ఆదేశాలతో రాస్ సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 20 మందికి జాకెట్ చుడీదార్ కత్తిరించి కుట్టడం నేర్పిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు రవి,శోభారాణి, ప్రకాష్,శేఖర్, దివాకర్, జయంతి తదితరులు పాల్గొన్నారు.



## కె.సంకీర్తికి డాక్టరేట్ ప్రధానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగంలో కె.సంకీర్తికి పీహెచ్డీ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు యూనివర్సిటీ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన డెవలప్మెంట్ ఆఫ్ ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిజేషన్ సిస్టం ఫర్ సాంస్క్రిట్ అనే అంశంపై ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ మార్గదర్శకత్వంలో పరిశోధన చేశారు. ఇందుకుగాను కె.సంకీర్తికి పీహెచ్డీ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు తెలిపారు. విశ్వవిద్యాలయం లోని అధికారులు, అధ్యాపకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## వీసీ, రిజిస్ట్రార్లకు సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య యమ్. భూపతి నాయుడులను వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతు మురళీధర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు గురువారం విసి, రిజిస్టర్‌లను వేరువేరుగా వారి చాంబర్లో శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, వర్సిటీని అకడమిక్, పరిశోధనా రంగంలో అభివృద్ధి పథంలో నడిపించాలని విన్నవించారు. పరిపాలన, పరిశోధనా రంగాలలో అనుభవం ఉన్నటువంటి ఆచార్యులు యూనివర్సిటీ ఉన్నతాధికారులుగా నియమించబడటం వల్ల వారి దృష్టికి



తీసుకెళ్లిన అన్ని విషయాల పట్ల వారు వెంటనే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వీరారెడ్డి, బాలాజీ, హరి,శివ, ముణి, రమణ, అనీల్, పాపిరెడ్డి, రాముడు పాల్గొన్నారు.

# ఎస్పీ పోలీస్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీ

**రికార్డులు, సిబ్బంది పనితీరును పరిశీలించిన ఎస్పీ**
**నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి**
**ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగర పరిధిలోని పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్లో రికార్డులు సిబ్బంది పనితీరును ఎస్పీ పరిశీలించారు. ఈ మేరకు గురువారం రాత్రి ఈస్టు వెస్ట్ యూనివర్సిటీ పోలీస్ స్టేషనులను జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు తనిఖీ చేశారు.



పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరు సమీక్షించి, జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ రికార్డులను పరిశీలించారు. దీర్ఘకాలంగా ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అందు బాటులో ఉన్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి త్వరితగతిన పూర్తి చేయాలనీ, మహిళా సంభందిత నేరాల పట్ల వెంటనే స్పందించి బాధితులకి సరైన న్యాయం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఈస్ట్ సీఐ మహేశ్వర్ రెడ్డి, వెస్ట్ సీఐ జయ నాయక్, యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సిఐ మురళీధర్‌రావు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## టీటీడీ గార్డెన్‌లో ఫ్లవర్ టైయిర్ పోస్టులను నియమించాలి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం గార్డెన్ డిపార్ట్మెంట్లో అవసరమైన మేరకు ఫ్లవర్ టైయిర్ పోస్టులను నియమించాలని టీటీడీ ఎస్ డబ్ల్యూ యుఎఫ్, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు గోల్కొండ వెంకటేశం, కాటా గుణశేఖర్ తెలిపారు. బుధవారం యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గార్డెన్ డిపార్ట్మెంట్లో ఖాళీగా ఉన్న మేనేజర్, ఫీల్డ్ మాన్, ఫీల్డ్ అసిస్టెంట్, మేస్త్రి పోస్టులను గార్డెన్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న వారిని విద్యార్హత కలిగి, సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ కల్పించాలని కోరారు. అలాగే గార్డెన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు పని భారం అధికంగా ఉన్నందువలన ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి పని భారం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా టిటిడి గార్డెన్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా గోల్కొండ వెంకటేశం, చలపతి, అధ్యక్షులుగా యుగంధర్ రావు, ప్రధాన కార్యదర్శి వెంకట మునిరాజు, కోశాధికారి నాగ ముని రెడ్డి, ఉపాధ్యక్షులుగా మునీంద్ర, ఈశ్వరయ్య, మురళి, చంద్రశేఖర్ రెడ్డి, చిట్టెమ్మ, మోహన్ రెడ్డి, చంద్రమోహన్, సంయుక్త కార్యదర్శిగా పార్థసారథి, తిమ్మప్ప, సహదేవయ్య, కృష్ణ, ప్రభాకర్, చరణ్ కుమార్, శంకరప్ప, సుబ్బరామయ్య, వెంకటరత్నం, కాలేష్ లను ఎన్నుకోవడం జరిగింది.



## సుధీర్‌రెడ్డి సారథ్యంలో ప్రగతి పథం వైపు దూసుకుపోతున్న నియోజకవర్గం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని సీఎం క్యాంప్ ఆఫీస్ లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలు వైసీపీ ప్రభుత్వంలో ఆగిన అభివృద్ధి వివరాలు నియోజకవర్గం వ్యాప్తంగా అభివృద్ధి పనుల ప్రతిపాదనలు ఎన్నికలలో నియోజకవర్గంలో ఇచ్చిన హామీల అమలుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ఆమె ఇవ్వడం జరిగింది. శ్రీకాళహస్తి అభివృద్ధికి ఎల్లపుడు ముందుంటానని తెలిపారు.

# ప్రదర్శనలో లేగ దూడలపై అవగాహన

**వాకాడు, మేజర్‌న్యూస్ం** లేగ దూడలే పాడి పశువులని, ఉమ్మడి నెల్లూరు జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ టి సోమయ్య అన్నారు. గురువారం వాకాడు మండలం కొండాపురం గ్రామం లోని రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో నిర్వహించిన జాతీయ కృత్రిమ గర్భాధారణ, లేగ దూడల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సోమయ్య మాట్లాడుతూ మండలంలోని 52 మంది పాడి రైతులు వివిధ జాతులకు చెందిన లేగ దూడలను ప్రదర్శనకి తీసుకువచ్చారన్నారు. పౌష్టికలో తీసుకోవా ల్సిన మెళుకువలు, పెయ్యి దూడల ఉత్పత్తి, పిండ మార్పిడిలపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. లేగ దూడలకు నులి పురుగుల మందు త్రాగించి, రైతులకు ఉచితంగా, మందులు, కాల్షియం టానిక్ లు అందజేశారు. వివిధ జాతుల లేగ దూడల పోషణలో మంచి ఫలితాలు సాధించిన ఉమ్మడి పుల్లయ్య, ఆవుల వెంకట కృష్ణయ్య, గుజ్జలపూడి మురళి అనే రైతులను అభినంధించి ప్రోత్సాహ బహుమతులు అందించారు . ఈ కార్యక్రమంలో వాకాడు టిడిపి మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, సుధాకర్ నాయుడు, మోహన్ నాయుడు, వేణు నాయుడు, గోపి నాయుడు, వాకాడు పశు వైద్యశాల ఏడీ రమణయ్య, వైద్యుడు శివరామకృష్ణ, టిడిపి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

